ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

అక్టోబర్ 10, 2010



ఈ-బుక్ ...
ఈజీ క్లిక్ !

హ్యాపీ బర్త్‌డే

(2010 అక్టోబర్ 10 నుంచి 2010 అక్టోబర్ 16 వరకు)

జె.దీక్షిత
అక్టోబర్13
లక్ష్మి-శ్రీనివాస్
విశాఖపట్నం

ఎ.ఎస్.ప్రవళిక
అక్టోబర్14
ఉషాకిరణ్-ఫణిగోపాల్
మనికొండ-హైదరాబాద్

యాపిల్
అక్టోబర్
శైలజ-సాయికుమార్
మెదక్

జి.వెంకట రామన్
అక్టోబర్14
రజిత-మోహన్‌రావు

కోల నవదీప్ గౌడ్
అక్టోబర్
సునీత-మహేందర్ గౌడ్
కంగునూరు-మెదక్

బి.మోహన్ నాయుడు
అక్టోబర్15
అరుణ-శ్యామ్ సుందర్

అనూష
అక్టోబర్
బాలమణి-ఆంజనేయులు
నల్లగొండ

జి.హేమ వాగ్దేవి
అక్టోబర్15
దీప-సతీష్
మర్రిపాలెం-విశాఖపట్నం

కె.సాయి చందర్
అక్టోబర్
నాగమణి - జంగయ్య
శాబ్దుల్లాపురం - నల్లగొండ

మహేష్ కుమార్
అక్టోబర్10
సరోజ-యాదయ్య
తాటిపల్లి-మెదక్

ఎమ్.రాజేష్
అక్టోబర్10
సౌజన్య-సురేంద్రనాథ్
యడ్లపాడు-గుంటూరు

మనలో మాట

విశ్వాసం

అనగనగా ఒక ముని, ఇద్దరు శిష్యులు. ఒక శిష్యుడి దగ్గర ముత్తాత కాలం నాటి బొంత ఒకటి ఉంది. ఆ బొంత తనదేనని మరొక శిష్యుడి లొల్లి. ఆఖరికి ఆ తగాదా ముని ముందుకెళ్లింది.

ముని విచారణ మొదలెట్టాడు.

'ఈ బొంత నా దగ్గర చాలా కాలంగా ఉంది. ఇది నాది' అంటాడు మొదటి శిష్యుడు.

'కాదు...ముమ్మాటికీ నాదేనని నా విశ్వాసం. మా ముత్తాత తాత కూడా దీనిని తలగడగా వాడేవాడని నా గట్టి విశ్వాసం. నా ఒక్కడికే కాదు, చాలామందికి చాలా చాలా గట్టి విశ్వాసం' అన్నాడు రెండోవాడు.

మునిగారు కొన్ని సంవత్సరాల పాటు ఆలోచించారు. ఆయన గడ్డాలు, మీసాలు పెరిగిపోయి నేలకు ఆనాయి. చివరికి ఒక రోజున తీర్పు ప్రకటించారు. 'ఆ బొంత రెండో శిష్యుడికి చెందాలి' అని.

'ఎందుకని? ఏమిటి దీనికి ఆధారం?' అని ప్రశ్నించారు ఎవరో!

'ఆధారంగా ఏ దారమూ అక్కర్లేదు. విశ్వాసమే మాకు ప్రమాణం. విశ్వాసమే కొలమానం. ఈ విషయమై రెండో శిష్యుడికి చాలా గట్టి విశ్వాసం ఉంది. విశ్వాసానికి ప్రమాణాలు అక్కర్లేదు. విశ్వాసానికి ప్రమాణం కోరడం ఘోరనేరం. విశ్వాసానికి ప్రమాణం కోరేవాడు అవిశ్వాసి. దీన్ని నేను ఎంత మాత్రం సహించను' అని ముని మహాశయుడు ఆగ్రహం ప్రకటించారు.

'అంతా మిధ్యేనని గట్టిగా విశ్వసించిన శంకరాచార్యుడు కూడా మదపుటేనుగు మీదకు వస్తుంటే పలాయనం చిత్తగించారు కదా. గజమే మిధ్య అని అడ్డంగా నిలబడితే ఎవరైనా పచ్చడి అయిపోవలసిందేగా మహాత్మా' అని ప్రశ్నించాడు మొదటి శిష్యుడు.

"గజం మిధ్య పలాయనం మిధ్య అని కూడా శంకరాచార్యుడు సెలవిచ్చారుగా..." మునివర్యులు తన సమయస్ఫూర్తికి తానే మురిసిపోయారు. దరహాసంతో పెరిగిన గడ్డాన్ని చేతితో ఎత్తి భుజంపై వేసుకొన్నారు.

తీర్పుకోసం చేసిన ఘోర తపస్సు కాలంలో మునిపుంగవుడి జుట్టుకు పేలు, గడ్డానికి చీరపోతులు బాగా పట్టి ఒకటే దురదగా వుంది. 'దురద ఒకటే బాధ. భరించలేకపోతున్నాను' అంటూ ఒక శిష్యుణ్ణి పిల్చి పేలు, చీరపోతులు తొలగించి బాధ నుంచి విముక్తి కల్గించమని ఆదేశించారు మునీంద్రులవారు.

"దానికి ఇంత బాధ ఎందుకు స్వామీ? జుట్టు మిధ్య. గడ్డం మిధ్య. పేలు మిధ్య. చీర పోతులు మిధ్య... అని గట్టిగా విశ్వసిస్తే పోలా!" సదరు శిష్యుడు సమాధానమిచ్చి మెల్లగా జారుకొన్నాడు.

★

ఈ సంచికలో....

టపా	...	2
కవిత్వమ్	...	6
రుచి	...	7
ఈ పేజ్	...	9
సీరియల్	...	10
చూద్దామా	...	12
అట్టమీది కథ	...	14
కథ	...	18
కొత్త పుస్తకాలు	...	20
బాలనేస్తాలు	...	22
మాటలకోట	...	24

ఇంకా...

స్ఫూర్తి ... 4

నీతుల రీతులు చెప్పిన రస్సెల్, ఒనీల్

తెల్సా ... 8

పక్షుల ఆసుపత్రి

వికాసం ... 21

చిన్నారులు... కోరికే అలవాటు...



మంచి వంటకాలు

పల్లెలు వలసబాట పట్టడమంటే గాంధీయిజాన్ని వెనక్కు పంపడమే. కిస్‌మిస్ లెమన్‌పూరి, పోలీ, జున్ను వంటి మంచి వంటకాలు అందించారు. ఆలయాలు అలనాటి భోగానికి ఆనవాళ్లు. ప్రతి కుటుంబంలోను తగవులు వుంటాయి. అయితే వాటి ప్రభావం పిల్లలపై పడకూడదు. తెరపై మహేంద్రజాలాలు గమ్మత్తుగా వున్నాయి. 'మట్టికుండ రాగిబిందె' నీతి కథ బాగుంది. పొత్తూరు పాత చరిత్రలు చదవాల్సిందే. ట్రాయ్ జీవిత కథ మనకు ఆదర్శం కావాలి. ముఖ చిత్రాలు బావున్నాయి

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

సీరియల్ ఇస్తున్నందుకు సంతోషం

ట్రాయ్ జీవితకథ స్ఫూర్తిదాయకం. వియత్నాం వీరుడు ఎన్‌గుయెన్ వాన్‌ట్రాయ్ జీవితకథ ప్రారంభిస్తున్నందుంకు అభినందనలు. ఇందులో అమెరికన్ సామ్రాజ్యవాదుల గురించి హోచిమిన్ జీవితం గురించి పలు అంశాలు వెలుగు చూస్తాయని భావిస్తాను. అమెరికన్ సామ్రాజ్యవాదంపై మరీ ముఖ్యంగా వియత్నాం ప్రజలు సుదీర్ఘంగా పోరాడారు. తెలుగు తెరపై కంప్యూటర్ మహేంద్రజాలం మంచిదే కాని ఈ కళను అంధవిశ్వాసాలకు ఉపయోగించడం న్యాయం కాదు. శాస్త్ర జ్ఞానానికి విరుద్ధం. ఆనాటి అమ్మోరు, అంజి, అరుంధతి వంటి అనేక సినిమాలు అందుకు ఉదాహరణలు. వాస్తవానికి భిన్నంగా కంప్యూటర్ గ్రాఫిక్ మంత్రజాలాలు వున్నాయి. వీటిని మూఢనమ్మకాల వ్యాప్తికి ఉపయోగించకూడదు.

టి.శ్రీరామమూర్తి, గాజువాక,

గాంధీగిరి సుస్పష్టం!

అట్టమీది కథ ఆసక్తికరంగా ఉంది. ఈ పేజ్ చాలా బావుంది. కొనసాగించండి. మట్టికుండ–రాగిబిందె బొమ్మల కథ చాలా చక్కగా ఉంది. ఎముకల కళ నిజంగా అద్భుతంగా ఉంది. కవిత్వమ్ పేజీలో వేద శిక్షణ కవిత నేటి విద్యార్థి జీవితాన్ని ప్రతిబింబించింది. మనసంతా ఉల్లాసం ద్వారా పరోక్షంగా మేమూ విహారయాత్ర చేసినట్లనిపించింది. లైట్‌తీస్కో సరదాసరదాగా సాగింది. పుట్టుమచ్చ కథను అందించిన కూచిభట్ల వారికి ధన్యవాదములు. స్ఫూర్తి ద్వారా మహానుభావులకు స్ఫూర్తినిచ్చిన అనేక పుస్తకాల సమాచారం అందుతోంది. కార్టూన్లూ బావున్నాయి. బాలనేస్తాలు పేజీ ఫర్వాలేదు. మనలోమాట చేతి గుర్తు గాంధీగిరి తత్వం సుస్పష్టమైంది. పల్లెల్ని ఇకనైనా పరిరక్షించుకోకపోతే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు...!

నేమాన సుభాష్ చంద్రబోస్
ఇలిసిపురం, శ్రీకాకుళం టౌన్.

అలరించిన కవర్ స్టోరీ

26-9-2010 ఆదివారం అనుబంధం, పాఠక హృదయ పీఠికలపై ఓ చక్కని అక్షరానుబంధాన్ని తీర్చిదిద్దింది. ఈ వారం కవర్‌స్టోరీ తెలుగు తెరపై మహేంద్రజాలం కథారీతిగా ఎన్నెన్నో విషయ సాంకేతిక విజ్ఞాన విశేషాల్ని పాఠక జనం కళ్లముందుంచడం నిజంగా మెచ్చుకోదగిన అంశమనే చెప్పాలి. అలనాటి సినీజగత్ప్రపంచంలో ఒక సాంకేతిక అంశాన్ని తెరకెక్కించాలంటే దర్శక నిర్మాత, కెమెరామెన్ ఎంతో శ్రమించవలసి వచ్చేది. అదే నేటి ఆధునికతతో అది అత్యంత సులువైన మార్గమే కాక ఎంతటి కష్టతరమైన దృశ్యాన్నయినా ప్రేక్షకుల ముందుకు తేగలిగినందుకు దృశ్యాభివందన మందారమాలల్ని అందిస్తున్నాం. ఈ వారం కథ పుట్టుమచ్చ కథాంశం సాగిన తీరు భిన్న రీతిలో ఉండటమేకాక మరింత ఆసక్తిదాయక రచననందించిన రచయితకు హ్యాట్సాఫ్. ఈ వారం రుచి సురుచి రసమయంగా చవులూరించింది. వీటిలో ముఖ్యంగా కిస్‌మిస్ లెమన్ పూరీ చదువుతుంటే తిన్నంత సంతృప్తి కలిగింది.

టి.వి.డి.ఎన్.సీతారామారావు,
విజయవాడ.

అలరించిన చిత్ర మహేంద్రజాలం

ఆదివారం ప్రజాశక్తి స్నేహలో ప్రచురించిన తెలుగు తెరపై కంప్యూటర్ మహేంద్రజాలం వ్యాసం విశేషంగా అలరించింది. ఈ ప్రక్రియ సినీ పరిశ్రమకు అద్భుత దీపం లాంటిది. తెరపై చిత్ర–విచిత్ర విన్యాసాలు, నమ్మలేని నిజాలు వాస్తవంగా, సజీవంగా చూపించడానికి గ్రాఫిక్స్ ఎంతో ఉపయోగపడతాయి. ఈనాడు మన తెలుగు సినిమాలు క్వాలిటీ పరంగా, విజువల్స్, కంప్యూటర్ ద్వారా సూర్య–చంద్రుల దగ్గర చిన్న పిల్లలు ఆటలు ఆడుకునే సన్నివేశాలు ఆరోజు కల, ఈ రోజు నిజం



అయింది. కాని సినిమా పరిశ్రమలో గ్రాఫిక్ ఆధారంగా కథలు తయారు చేస్తున్నారు. కోట్లు, లక్షలు ఖర్చుపెట్టి కేవలం కొన్ని నిముషాలు మాత్రమే తెరపై మనం చూస్తున్నాం. చిత్ర విజయాలకు ఇవి ఉపయోగపడతాయి. ఆనాటి మాయాబజారు నుండి నేటి రోబో దాకా గ్రాఫిక్స్ వాడుతున్నాం. చిన్న చిత్రాలకు ఇది అధిక భారం అవుతుంది. స్పెషల్ ఎఫెక్ట్స్ క్రియేటివ్ డైరెక్టర్ రాహుల్ నంబియార్ ఇప్పటికి దాదాపుగా 20 చిత్రాలకు పనిచేశాడు. మొన్న జాతీయ అవార్డుకు ఎంపికైన కమల్‌కణ్ణన్ కూడా అంతే. ఈ గ్రాఫిక్స్‌వల్లే ఆ అవార్డు దక్కించుకొన్నాడు. ఏది ఏమైనా చిత్ర పరిశ్రమకు కొంగు బంగారం కంప్యూటర్ మహేంద్ర జాలం అనటంలో సందేహం లేదు.

డి.వై.రాజు, గణపరవరం,
గుంటూరు.

★

కథలకు ఆహ్వానం

మన చుట్టూ అనేక సంఘటనలు జరుగుతుంటాయి. వీటిలో ఎన్నో సంఘటనలు మనసును మెలిపెడుతుంటాయి. అవి సామాజికమైనవి కావచ్చు. ఆర్థికమైనవి కావచ్చు. మరేవైనా కావచ్చు. వాటిని ప్రతిబింబించే... బాధితులను చైతన్యపరిచే... సామాజిక స్పృహ కలిగించే... కథలను మాకు పంపండి. ప్రచురిస్తాం. పారితోషికం వుంటుంది. అయితే తెల్లకాగితం మీద ఒకవైపు మాత్రమే రాయాలి. రాతలో ఏడు కాగితాలకు మించకూడదని మనవి.

మా చిరునామా:
కథ శీర్షికకు, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాదు.

SPEAK ENGLISH FLUENTLY

6 లక్షలమందికి పైగా నేర్చుకున్న కోర్సు.

తెలుగు తెలిస్తే చాలు...

ఎవరయినా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు

K.V.R. B.Com.,B.L., (Director)

రోజుకు ఒక గంట చాలు...

సులభ సూత్రాలతో ఇంగ్లీష్ నేర్చుకోండి

అనేక సంవత్సరాల కృషితో, విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ఈ సులభ సూత్రాలను తయారుచేశాం. ఇంగ్లీష్ నేర్చుకోవటం సులభంగా మార్చేశాం. మీకు తెలుగు తెలిస్తే చాలు... మీరు ఇంట్లో ఉంటూనే చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు.

స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ నిర్వహిస్తున్న కె.వి.ఆర్.

☞ **ప్రక్కనవున్న కూపన్ పంపండి లేదా ఇంకా ఈజీ:**

CHENNAI:

0-9789099589

హలో: 044-42121947

లేదా మీ అడ్రసుకు కోర్స్ మెటీరియల్ పంపమని **SMS** చేయండి

చెన్నై ఫోన్ నెంబరుకు చేసినా తెలుగులోనే మాట్లాడతారు. యస్.టి.డి. చార్జీలు ఇప్పుడు నామమాత్రమే కనుక మీ పూర్తి పేరు, ఇంటి నెం. ఊరి పేరు, పిన్‌కోడ్‌లను తెలియజేసి రూ.1000/-లకు వి.పి.పి. ద్వారా పంపమని ఫోన్ ద్వారా తెలపండి. పోస్ట్‌మేన్‌కు రూ.1000/-లు చెల్లించి కోర్స్ పేకెట్ పొందగలరు.

ఈ కూపన్ పూర్తి చేసి వెంటనే పంపండి.

H.O.CHENNAI

KVR INSTITUTE ™

AWARD WINNER

New No.26, Chari Street, T.Nagar, Chennai - 600 017.

నాకు కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్స్ మరియు ఫ్రీ మెమరీ కోర్స్ ఇవన్నీ మొత్తం కలిపి వి.పి.పి.లో పంపండి. పోస్ట్‌మేన్‌కు మొత్తం రూ.1000/-లు చెల్లించి పాకెట్ తీసుకుంటాను.

Name: ....

Address: ....

.... Pin Code: ☐☐☐☐☐☐

ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: ● **KARIMNAGAR:** D.No.2-6-286, C.V.R.N Road, Near:Inspection Bunglow. **Cell:**9392417745, 9030455603. ● **SURYAPET:** Vinayaka Degree College, Beside Canara Bank. **Cell:**9392417745, 90304 55603. ● **KHAMMAM:** Beside:Kaveri Restaurant, WyraRoad, **Cell:**94409 11478. ● **CHIRALA:** D.No.13/11/10, Polimera Road, M.M.R.Complex , **Cell:**98488 35625. ● **TANUKU:** D.No.27-8-11, Jeediguntavari Street, **Cell:**9392210039. ● **PALAKOL:** Beside: Chaitanya Hospital, Near:Telephone Exchange. **Ph:**228800, **Cell:**9247463900. ● **CHITTOOR:** M.B.R.Complex,D.I.Road, **Ph:**232502.**Cell:**98852 81530, 9052180134. ● **NANDIKOTKUR:** D.NO.16-59B,College Road,**Cell:**93904 44252,98494 92298. ● **ADONI:** D.No.21-121, 1st Road, S.K.D. Colony, Near: Montessori School, **Cell:**93916 44633, 98855 12384. ● **KURNOOL: Shop** No.C-45, RMK Plaza,OPP: Kalukura Hotel. **Cell:**99855 01587. ● **DHONE:** Opp: Raja Theatre, Kothapeta, **Cell:**93904 95239 ,99480 32431 ● **TADIPATRI:** Vaddi Variety Hall, Shop No.26, Upstairs, C.B.Road, **Cell:**93473 53709,92900 91456.

కె.వి.ఆర్ ప్రత్యక్షశిక్షణా కేంద్రం ప్రారంభించాలనుకొనే వారు **93466 54210** నెంబర్‌కి ఫోన్ చేసి సంప్రదించండి.

స్ఫూర్తి

-కేతు విశ్వనాథరెడ్డి,
రచయిత, విమర్శకుడు,
కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత

నీతుల రీతులు చెప్పిన రస్సెల్, ఒనీల్

నన్ను ప్రభావితం చేసిన పుస్తకాలు చాలానే వున్నాయి. అయితే వాటిలో ప్రత్యేకంగా చెప్పాలంటే ప్రపంచ ప్రఖ్యాత తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ రచనలు, అమెరికన్ నాటకకర్త ఒనీల్ రచనలను చెబుతాను. జీవితంలో సంక్లిష్టతలను, వైరుధ్యాలను అర్థం చేసుకోవడానికి మార్గం చూపిన రచనలవి. నీతుల రీతులకూ వైరుధ్యాలను ఎరుకపర్చి ఆలోచనను కొత్త గవాక్షాలు తెరచిన రచయితలు వారు.

కడప జిల్లా రంగశాయిపురంలో పుట్టిన నా బాల్యం రాయలసీమ రైతుల సగటు కుటుంబాలలోని పిల్లల బాల్యం కంటే భిన్నమైంది. మా కుటుంబం ఒక విధంగా సంపన్న రైతు కుటుంబం.వ్యాపార కుటుంబం కూడా. స్వాతంత్ర్యానికి పూర్వమే మాకు వేరుశనగ, పత్తి జిన్నింగ్ మిల్లులలో వాటా వుండేది. మా పెద్దబ్బలు చిన్నబ్బలు, మేనమామల వూళ్లలో రకరకాలుగా నా చదువు సాగింది. వారిలో వ్యాపారవేత్తలతో పాటు జాతీయవాదులు కూడా వుండేవారు. అవన్నీ నాకు ఒక ఉదారవాద వాతావరణాన్ని కలిగించాయి. నాకు బాల్యంలో చదువు చెప్పిన గురువుల్లో ఒకరైన భూతపురి నారాయణ స్వామి పండితుడూ కవి. మరొకరు ప్రసిద్ధమైన తన కావ్యం శివ భారతం స్వయంగా చెప్పిన గడియారం వెంకట శేష శాస్త్రి. అప్పట్లో నవలా చక్రవర్తిగా పుంఖానుపుంఖంగా పుస్తకాలు వెలువరించిన 'కొవ్వలి, జంపన' రచనలు ఇంట్లో వుంటే చదివి 'చెడిపోతున్నానని' సంస్కృతం, తెలుగు గట్టిగా చదువుకోమని పంపించారు. అప్పుడు చదువు చెప్పిన బడబాగ్ని నారాయణ రాజు కూడా మహా పండితుడే. మొత్తంపైన



1952కు పూర్వం నా చదువు కవిత్వంతో సంబంధం లేని చదువు. అవధానాలకు సంప్రదాయ కవిత్వానికి పెట్టింది పేరైన పొద్దుటూరు వాతావరణం. అయితే మిల్లులో పనిచేసే వారి దగ్గరా అలాగే ఉమ్మడి కుటుంబ సభ్యుల దగ్గర కూడా జీవితాన్ని సన్నిహితంగా పరిశీలించే అవకాశం కలిగింది. వీటికి తోడు 'చందమామ' మొదలుకొని చేతికందని పత్రికలు పుస్తకాలు తెగ చదివేసేవాణ్ని. మా చిన్నాన్న పెదనాన్నల ప్రభావమూ చదివిన పుస్తకాలూ చూసిన జీవితానుభవాలూ నన్ను ప్రధానంగా వచన రచనవైపు ఆకర్షింపచేశాయి. 1958లో కడప కాలేజీలో మూడో సంవత్సరం బియ్యేలో వుండగా మొదటి కథ రాశాను. జీవితంలో అశాంతి భరించలేక ఒక యువకుడు ఆశ్రమం చేరుకోవడం ఆ కథ ఇతివృత్తం. ఇది ఖచ్చితంగా మా అమ్మ దగ్గర చదివిన వేదాంత గ్రంథాల ప్రభావమే. వాటిలో కూడా నన్ను రామకృష్ణ పరమహంస కన్నా వివేకానందుడే ఎక్కువ ఆకర్షించాడు. సజీవ సమాజాన్ని పట్టించుకుని సత్యాన్వేషణకై పాకులాడిన బుద్ధుడంటే ఎంతో గౌరవం వుండేది. వుంది కూడా. అయినా అప్పటికే నేను చదివిన పలు పుస్తకాలు నన్ను మత ప్రపంచంలోకి పోనివ్వకుండా మానవ లోకంలో నిలిపాయి.

అప్పటికి నేను చదివిన వాటిలో బెర్నార్డ్‌షా నాటకాలు నలభైకి పైగా వున్నాయి. చైతన్య స్రవంతి రచయిత జేమ్స్ జాయిస్ 'పోర్ట్రెయిట్ ఆఫ్ యాన్ ఆర్టిస్ట్ యాజ్ యాన్ యంగ్‌మాన్'తో పాటు గోపీచంద్ రచనలు, చలం, కుటుంబరావు రచనలు బాగా ఆకట్టుకున్నాయి.అయితే నాకు చలం కన్నా కుటుంబరావు రచనా శైలి సారాంశం బాగా నచ్చాయి. తర్వాతి కాలంలో కొడవటిగంటి సంపుటాలను సంకలితం చేయడానికి కూడా ఇదో కారణం కావచ్చు. ఇక తత్వశాస్త్ర రచయితల్లో అత్యున్నత శిఖరాలందిన బెర్ట్రాండ్ రస్సెల్ మ్యారేజి అండ్ మారల్స్ నీతిని గురించి కొత్త చూపు ఇచ్చింది. ఆ

ఆ దశలోనే ప్రసిద్ధ అమెరికన్ పాత్రికేయుడు జాన్‌రీడ్‌కు ఒనీల్ మంచి స్నేహితుడు) నాటకాలు నన్ను బాగా కదిలించాయి. జీవితం సుఖాంతమూ కాదు, విషాదాంతమూ కాదు, అంతర్లీనంగా వుండే విషాద సుఖ ఛ్చాయలతో కూడుకున్నది అనేది ఆయన నాటకాల్లో జీవన సూత్రం. ఆయన ట్రాజీ కామెడీ దృక్పధానికి అదే మూలం. ఆ శైలి అమెరికా నాటక రంగాన్ని కుదిపేయడమే గాక ప్రపంచమంతటా ప్రకంపనలు కలిగించింది. 'టచ్ ఆఫ్ ఎ పోయెట్, డిఫరెంట్, హెయిరీ ఏప్' వంటి నాటకాల్లో ఒనీల్ జీవితంలోని వైరుధ్యాలను, సంఘర్షణ కోణాలను గొప్పగా చిత్రించాడు. అప్పటి వరకూ నాలో పెరుగుతున్న ఆలోచనా ధోరణికి ఈ రచనలు బాగా సరిపోయాయి. ప్రోద్బలమిచ్చాయి. మరో వైపున జీన్ పాల్ సార్త్ రచనలు బాగా చదివాను. వాటిలో జీవితపు క్లిష్టత గురించిన నా భావనలకు మరింత బలం చేకూరింది. వాటిలో జంక్ వంటివి ప్రత్యేకాసక్తితో చదివాను. అప్పటికే నాకు మార్క్సిస్టు భావజాలంతోనే బలంగా పరిచయం పెరిగింది. గతితార్కిక భౌతిక వాదంపై మారిస్ కార్న్‌ఫోర్త్ రచన ప్రాపంచిక దృక్పథాన్ని సరైన తీరం చేర్చింది. కారల్ చాపెక్ నాటికలు కూడా నచ్చాయి. ఇవన్నీ వున్నా మొదట నేను రాసిన రెండు నాటికలు రారా నిర్దాక్షిణ్యంగా చీల్చి చెండాడాడు. దాంతో ఇక నాటికల జోలికి పోలేదు.

దృక్పథంతోనే మా నాన్నను, ఇతరులను చూడటం మొదలెట్టాను.ఇంకాస్త పెరిగాక సెక్సులో లేని కులం కేవలం సామాజిక స్వభావమున్న కులం రాజకీయ బలం ఎలాగైందో తెలుసుకోగలిగాను. స్త్రీ పురుష సంబంధాల్లో మొదటి నుంచి నన్ను కలవరపెట్టింది నీతి సమస్య కాదు, వాళ్ల మధ్య వుంటూ వస్తున్న అసమ సంబంధాలు. రస్సెల్ రాసిన 'ఇన్ కాంక్వెస్ట్ ఆఫ్ హ్యాపీనెస్' చదివితే నిజమైన సంతోషం ఏమిటి, ఎలా లభిస్తుంది అన్న ప్రశ్నలు తలెత్తాయి. రోడ్డుమీద వెళ్లేప్పుడు తారసపడే వందలాది మంది మొహాలు ఎందుకు సంతోషం తొణికిసలాడేలా వుండవు, ఏ అభద్రత, ఏ ఘర్షణ వాళ్లను వెంటాడుతుంటుంది అని రస్సెల్ తార్కికంగా వివరిస్తాడు. ఆరోగ్యప్రదమైన ఆనందం కోసం సాగించే అన్వేషణలో అసమానతలకు, ఆధిపత్యాలకు తావుండరాదని అర్థమయ్యేలా చేస్తాడు.

నా జీవితంలో పెద్ద మలుపు తిరుపతిలో ఎమ్మే చదువు. 1959-61 మధ్య పాఠ్యపుస్తకాల కంటే సాహిత్య గ్రంథాల పట్ల ఎక్కువ ఆసక్తి కలిగించిన వాడు వజీర్ రహ్మాన్. చలం మూఢభక్తి లేకపోతే గొప్ప కవి కాగలిగేవాడు.అప్పటికే తెలుగు స్వతంత్రలో వ్యాసాలు రాస్తున్న మా రామప్ప నాయుడు రచనల పట్ల నిద్రాణంగా వున్న ఆర్తిని వెలిగించాడు. చిత్తూరు జిల్లా రచయితల పరిచయాలు, ఆచంట జానకీ రాం, శారదా దేవి ఇంట్లో సమావేశాలు, మధురాంతకం, సభా రాజేంద్ర, గొల్లపూడి మారుతీ రావు మొదలైన వారి స్నేహాలు నన్ను ప్రభావితం చేశాయి. కవిత్వం ఎంత చదివినా కథలూ నవలలే నన్ను ఆకట్టుకునేవి. అప్పట్లో కథలూ వ్యాసాలు రాయడం మొదలెట్టాను. అవి రాచమల్లు రామచంద్రారెడ్డి వంటి వారి మన్నన పొందడమే కాక డా॥పి.శ్రీదేవి "ఈ కుర్రాడికి ఇంత చిన్న వయస్సులోనే ఎందుకింత ఆందోళన" అని ఆశ్చర్యం వెలిబుచ్చిందట. 1961లో ఆంధ్ర రత్న పత్రికలో ఉద్యోగం కోసం హైదరాబాదు వెళ్లడం వల్ల మరింత మంది రచయితల పరిచయం కలిగింది.

ఆ దశలోనే ఒనీల్ (ప్రసిద్ధ అమెరికన్ సంపాదకుడు జాన్‌రీడ్‌కు ఒనీల్ మంచి స్నేహితుడు) నాటకాలు నన్ను బాగా కదిలించాయి. జీవితం సుఖాంతమూ కాదు, విషాదాంతమూ కాదు, అంతర్లీనంగా వుండే విషాద సుఖ ఛ్ఛాయలతో కూడుకున్నది అనేది ఆయన నాటకాల్లో జీవన సూత్రం. ఆయన ట్రాజీ కామెడీ దృక్పధానికి అదే మూలం. ఆ శైలి అమెరికా నాటక రంగాన్ని కుదిపేయడమే గాక ప్రపంచమంతటా ప్రకంపనలు కలిగించింది. 'టచ్ ఆఫ్ ఎ పోయెట్, డిఫరెంట్, హెయిరీ ఏప్' వంటి నాటకాల్లో ఒనీల్ జీవితంలోని వైరుధ్యాలను, సంఘర్షణ కోణాలను గొప్పగా చిత్రించాడు.

అప్పటి వరకూ నాలో పెరుగుతున్న ఆలోచనా ధోరణికి ఈ రచనలు బాగా సరిపోయాయి. ప్రోద్బలమిచ్చాయి. మరో వైపున జీన్ పాల్ సార్త్ రచనలు బాగా చదివాను. వాటిలో జీవితపు క్లిష్టత గురించిన నా భావనలకు మరింత బలం చేకూరింది. వాటిలో జంక్ వంటివి ప్రత్యేకాసక్తితో చదివాను. అప్పటికే నాకు మార్క్సిస్టు భావజాలంతోనే బలంగా పరిచయం పెరిగింది. గతితార్కిక భౌతిక వాదంపై మారిస్ కార్న్‌ఫోర్త్ రచన ప్రాపంచిక దృక్పథాన్ని సరైన తీరం చేర్చింది. కారల్ చాపెక్ నాటికలు కూడా నచ్చాయి. ఇవన్నీ వున్నా మొదట నేను రాసిన రెండు నాటికలు రారా నిర్దాక్షిణ్యంగా చీల్చి చెండాడాడు. దాంతో ఇక నాటికల జోలికి పోలేదు.

గురజాడ, కొడవటిగంటి, రావిశాస్త్రి రచనల ప్రభావం నాపై వుంది. పూర్వ రచయితలు ఇచ్చిన స్ఫూర్తితో కల్పనా సాహిత్య వారసత్వాన్ని ముందుకు తీసుకు వెళ్లాలన్న ప్రయత్నానికి ఇవన్నీ దోహదపడ్డాయి. అయితే కొన్ని రచనలు చదివి వాటిని యధాతథంగా నా రచనల్లోకి దించుకోవాలని ఎన్నడూ ప్రయత్నించలేదు. చలం కృష్ణశాస్త్రి రచనలు రావిశాస్త్రి శైలికథనం యువతను తీవ్రంగా వూపేస్తున్న రోజులలో కూడా ఆ పరిణామాన్ని ఆహ్వానిస్తున్నా నాకు కుటుంబరావు వంటి వారు మరింత అవసరమనిపిస్తుండేది. కవితాత్మకమైన వచన వారసత్వం కంటే తీవ్ర ఉద్వేగం వున్న కథనం కంటే నిగ్రహంతో ఆలోచింపచేసే రచనలు మరింత అవసరమన్న భావం నాలో పాతుకుపోయింది. దీన్నే నేను నాగరికమైన ఉద్రేకం (సివిలైజ్డ్ ఎమోషన్) అంటాను. అయితే శుద్ధ వచనం రాసేవాడికి మొడెస్టీ కన్నా గత్యంతరం లేదు అంటాడు కుటుంబరావు.కథ, నవల, కవిత, జీవిత చరిత్ర, రచన పత్రికా రచన, ఇవన్నీ సాహిత్య ప్రక్రియ రూపాలు. వీటి పరిణామ గమనం తెలిసి వుండాలి. ఏ ప్రక్రియ ఏమి సాధిస్తుందనే స్పష్టత వుండాలి. అప్పుడు సాహిత్యం పట్ల పాక్షిక దృష్టి తొలగిపోతుంది.

గురజాడ, కొడవటిగంటి, రావిశాస్త్రి రచనల ప్రభావం నాపై వుంది. పూర్వ రచయితలు ఇచ్చిన స్ఫూర్తితో కల్పనా సాహిత్య వారసత్వాన్ని ముందుకు తీసుకు వెళ్లాలన్న ప్రయత్నానికి ఇవన్నీ దోహదపడ్డాయి. అయితే కొన్ని రచనలు చదివి వాటిని యధాతథంగా నా రచనల్లోకి దించుకోవాలని ఎన్నడూ ప్రయత్నించలేదు. చలం కృష్ణశాస్త్రి రచనలు రావిశాస్త్రి శైలికథనం యువతను తీవ్రంగా వూపేస్తున్న రోజులలో కూడా ఆ పరిణామాన్ని ఆహ్వానిస్తున్నా నాకు కుటుంబరావు వంటి వారు మరింత అవసరమనిపిస్తుండేది. కవితాత్మకమైన వచన వారసత్వం కంటే తీవ్ర ఉద్వేగం వున్న కథనం కంటే నిగ్రహంతో ఆలోచింపచేసే రచనలు మరింత అవసరమన్న భావం నాలో పాతుకుపోయింది. దీన్నే నేను నాగరికమైన ఉద్రేకం (సివిలైజ్డ్ ఎమోషన్) అంటాను. అయితే శుద్ధ వచనం రాసేవాడికి మొడెస్టీ కన్నా గత్యంతరం లేదు అంటాడు కుటుంబరావు.కథ, నవల, కవిత, జీవిత చరిత్ర, రచన పత్రికా రచన, ఇవన్నీ సాహిత్య ప్రక్రియ రూపాలు. వీటి పరిణామ గమనం తెలిసి వుండాలి. ఏ ప్రక్రియ ఏమి సాధిస్తుందనే స్పష్టత వుండాలి. అప్పుడు సాహిత్యం పట్ల పాక్షిక దృష్టి తొలగిపోతుంది.

మంచి కథలు రాయాలనే పోటీ మనస్తత్వం నాకంటే ముందున్న మంచి కథకులు, రచయితల నుంచి నేర్చుకున్నానని కేంద్ర సాహిత్య అవార్డు వచ్చినపుడు చెప్పాను. ఇప్పుడు ప్రస్తావించిన రచయితలందరూ ఆ కోవలో వారే. అటువైపు నుంచి చూస్తే కథారంగాన్ని ఏలాలనుకునే కొందరి అల్పస్థాయి రచనలు నాలో ఆగ్రహం కూడా కలిగించాయి.ఈ రెండు ప్రోత్సాహకాల మధ్య నన్ను నడిపించింది నా అనుభవ ప్రపంచం. దళితుల సమస్యలను ప్రత్యక్షంగా చూశాను. వాళ్లమధ్య తిరిగాను. వాళ్ల స్నేహాల మధ్య పెరిగాను.కరువు కాటకాల వల్ల భూమి కోల్పోతూ కార్మికులుగా మారుతూ వచ్చిన గ్రామీణ జీవితాన్ని చూశాను. గ్రామకక్షల్ని దగ్గరుండి గమనించాను. నేను నగరంలోకి వచ్చి రెండున్నర దశాబ్దాలవుతున్నా నాది ఇప్పటికీ పల్లెటూరితో ముడిపడిన అంతస్సత్వమే. దాన్ని రచనలోకి దించడానికి అనువదించడానికి ఒనీల్, రస్సెల్ వంటివారి దృక్పథము, కొకు శైలి మార్గదర్శకాలని చెప్పగలను. ★

పితృ అమావాస్య

బూడిద పూసుకొని అయ్యాడు
శైవాంశ సంభూతుడు
ఆయన కాలాడు శ్మశానంలో
చోటుందో లేదోగాని
నేడు ఈయనకు అదిలేదు...
చోటులేకనే కరంటుతో
శవాల బూడిద చేస్తున్నారు.
చెట్టూ, పుట్టా అనక తిరిగే స్వామిని
జంగమదేవర అనే వారేకాని,
పిడికెడు గింజలు పెట్టడానికి
ముక్కు చిట్లిస్తున్నారు జనం.
"భవతీ భిక్షాందేహి" అని
శంఖమూదితేనే...
ఆ రోజుల్లో...
కంచంలో అన్నం.
ఊదివూది శ్వాసయి పోయింది.
బలవంతంగా లేని శ్వాస
ఊపిరితిత్తులు పగిలేట్లు వూది
జంగలెన్నేసినా...
బ్రహ్మ రాసిన రాతలు
అడుగునపడి...
తనే రాసుకున్న నొసలు విబూది
వెక్కిరిస్తుంది.
ఆ రేఖలు....
దరిద్రాన్ని కొని తెచ్చుకునే
రాతలైనాయి

అదేమోగాని ఈ వృత్తి
పురాణాల్లో కథల్లో
కిడ్నాపర్ల ప్రవృత్తి
రావణ, మాయా ఫకీర్లై....
ఎగతాళి చేస్తున్నారు.
పితృ అమవాస్య వచ్చిదంటే..
ఇల్లాలికి ఆనందం.
కాశి, గయా పేర్లు చెప్పి ఇస్తే...
పదిహేను రోజుల వరకు
కూరగాయలకు పండుగే...
బియ్యమైతే
నెలవరకు నిండుగే..
"ఏమయ్యా! తెల్లవారింది.
స్నానం చేయి బిక్షాటనకు పోవాలి"
అన్నది ఇల్లాలు.
మూసిన కళ్లు తెరువలేదు.
జంగమయ్య...
అలసి సొలసిన
వృద్ధాప్యపు ఎముకల గూడు
ఎటు పడితే అటే పడింది.
ఏడెనిమిది నెలలనుండి
ఎదురు చూసిన మహాలయ అమావాస్య
దాటనన్న లేదు...
గొల్లుమని సతిగుండె పగుల
ఏడ్చింది.
కాలుడు పుస్తెతెంపి
పసుపు, కుంకుమ తీసుకెళ్తున్నాడు
గుండెపైన పుస్తెతో
కలిసున్న లింగడు
భాగ్యాన్ని ఇవ్వకున్నా
సౌభాగ్యవతిగానన్న
కాపాడలేక పోయాడు.
మార్కండేయుని కొరకు
కొట్లాడిననాడు...
ఆయన బలం క్షీణించిందేమో...
ఊగిపోయాడు బాధతో
చేసేదేమి లేక...

- ఎన్నవెల్లి రాజమౌళి

నగ్నంగా మాట్లాడటం నా హాబీ...

నగ్నంగా మాట్లాడటం నా హాబీ
అగ్నిని ముద్దాడటం నాకిష్టం

ఒంటరి గదిలో చిక్కటి చీకటిలో
కిటికీలకు కిటుకులు
నేర్పడం మరింత ఇష్టం!

పుస్తకాలలో వాటిలోని అక్షరాలలో
అణువణువులో ఆనందం వెతుక్కుంటూ
వెర్రిగా కేరింతలు వేయడం
నా కిష్టం!

ఎవరూ లేని రహదారిపై
అడుగులో అడుగు వేస్తూ
మైలురాళ్ళను లెక్కపెట్టడం
నా కిష్టం!



కఠిన శిలలో కారుణ్యపు
కాంతిరేఖలు చూడడం
మనిషిలో మానవత్వాన్ని
ప్రేమను, ప్రేమించే తత్వాన్ని
మానవులలో, మట్టిలో
నాటటం నా కిష్టం!

ఆకాశానికి భూమికి నిచ్చెన వేసి
వాటికి మూడు ముళ్ళు వేయించడం
మేఘాల మెడలు వంచి
వాటి గర్వాన్ని తగ్గించడం
రైతుల ఆత్మహత్యలు లేని పేపరు
చదవడం నా కిష్టం!
కాలుష్యపు సాహిత్యంలో
మలయమారుతపు కవిత్వాన్ని
ఊదటం నా కిష్టం కాదు
నా ప్రాణం!

-ఇ.వెంకటేష్

చిలగడదుంప బొబ్బట్లు

కావలసిన పదార్థాలు

చిలగడ దుంప - 500 గ్రాములు, మైదాపిండి - 250 గ్రాములు
పంచదార - 250 గ్రాములు
, నెయ్యి లేదా డాల్డా - 150 గ్రాములు
యాలకులు- 5 లేక 6

తయారుచేసే పద్ధతి



ఉడకబెట్టిన చిలగడ దుంపల్ని పొట్టు తీసి గుజ్జుగా చేసుకోవాలి. పాన్‌లో గానీ మందంగా ఉన్న బాణలిలో గానీ నెయ్యి / డాల్డా వేసి వేడిచేయాలి. చిలగడ దుంపల గుజ్జును అందులో వేసి పంచదార కలిపి గట్టిగా ముద్దలాగా అయ్యే వరకు వేయించాలి. ఆ తరువాత స్టౌ మీంచి బాణలిని దింపి ఈ ముద్దలో యాలకుల పొడిని కలిపి కొద్దిసేపు చల్లారనివ్వాలి. ఆ తర్వాత ఈ పూర్ణాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసి ఉంచుకోవాలి.

జల్లించిన మైదా పిండిలో కొద్దిగా వేడి నెయ్యి కాసిని నీళ్లు చేర్చి పూరీపిండిలా కలుపుకోవాలి. పిండి ముద్దను పదిహేను నిముషాల సేపు బాగా నాననివ్వాలి. తర్వాత ఈ మైదా పిండితో పూరీ వత్తుకోవాలి. మధ్యలో పూర్ణం వుండను వుంచి పైనుండి పూరీ అంచుల్ని కప్పేయాలి. ఆ తరువాత బొబ్బట్ల మాదిరిగా చపాతీ పీటకు నూనె రాసి వీటిని వెడల్పుగా చేతితో ఒత్తుకోవాలి. పెనంమీద నెయ్యివేసి ఈ బొబ్బట్లను రెండువైపులా ఎర్రగా కాల్చాలి. ఇవి వేడివేడిగా తింటే చాలా బాగుంటాయి.

కొబ్బరి కోవా

కావలసిన వస్తువులు

మైదా -250 గ్రాములు, బొంబాయి రవ్వ - 100 గ్రాములు
పచ్చికొబ్బరి - సగం చిప్ప, పంచదార - 300 గ్రాములు
కోవా - 50 గ్రాములు, యాలకులు - 5 లేదా 6,
నీళ్లు - తగినన్ని, వంటసోడా - చిటికెడు,
నెయ్యి లేదా డాల్డా - అవసరమైనంత

తయారుచేసే పద్ధతి

మైదాలో సోడా వేసి బాగా కలపాలి. దానిలో రవ్వ, కొబ్బరికోరు, కోవా, యాలకుల పొడి, నాలుగు పెద్దచెంచాల కరగబెట్టిన నెయ్యిని చేర్చి, తగినన్ని నీళ్లు పోసి పూరీల పిండి మాదిరిగా కలుపుకోవాలి. ఆ ముద్దను నానిన తరువాత రూపాయి నాణెం సైజులో బిళ్లల్లా చేసుకోవాలి. పెనం లేదా నాన్‌స్టిక్ పాన్‌ను వేడిచేసి కాస్తంత నెయ్యి లేదా డాల్డా వేసి ఒక్కొక్క బిళ్లనూ రెండు పక్కలా ఎర్రగా కాలనివ్వాలి. ఆ తరువాత వేడి వేడి బిళ్లలను పల్చగా చేసిన పంచదార పాకంలో వేసి కొద్దిసేపు వుంచితే తినడానికి రుచికరమైన కొబ్బరి కోవా బిళ్లలు సిద్ధం.



సొరకాయ హల్వా

కావలసిన పదార్థాలు

సొరకాయ -1 కిలో, పంచదార - 1 కిలో, ఇంకా...కిస్‌మిస్, సారపప్పు,
కోవా - 250 గ్రా, నెయ్యి లేదా డాల్డా - 150 గ్రా, జీడిపప్పు - 20 గ్రాములు,
పాలు -అరలీటరు

తయారుచేసే విధానం

సొరకాయను చెక్కు తీసి కొబ్బరికోరులా తురుముకోవాలి. ఈ కోరును గిన్నెలో వేసి పాలు పోసి మెత్తగా ఉడకనిచ్చి కాస్త గట్టిపడ్డాక స్టౌమీద నుంచి దించాలి. మందంగా వున్న బాణిలిలోగానీ, పాన్‌లోగానీ నెయ్యి వేసి వేడిచేయాలి. అందులో సొరకాయ ముద్దను దోరగా వేయించాలి. వేగాక దీనిలో కోవా చేర్చి మరి కాసేపు వేగనివ్వాలి. ఆ తరువాత అందులో పంచదార కలపాలి. గిన్నె నుంచి యాలకుల పొడి, వేయించిన జీడిపప్పు పలుకులు వేసి మిశ్రమాన్ని బాగా కలపాలి. కొద్దిసేపయ్యాక స్టౌమీదనుంచి దింపి, ప్లేట్లలో వడ్డించాలి. పక్కన వుంచిన మిగతా జీడిపప్పు పలుకులు, కిస్‌మిస్, సారపప్పులతో అలంకరిస్తే కంటికింపుగా కనిపించి ఇట్టే నోరూరిస్తుంది. ఈ వేడి వేడి సొరకాయ హల్వా స్వీట్ల ప్రియుల మనసుల్ని తొలిచూపులోనే ఆకట్టుకొంటుంది. **కోవా మార్కెట్లో సులభంగా దొరుకుతుంది.**



(ఇంట్లోనే కోవా తయారుచేసుకొనే పద్ధతి: బాగా చిక్కటి పాలను లీటరు తీసుకొని సన్నటి సెగపై నుంచి కలుపుతూ వుండాలి. చాలాసేపు మరిగిన పాలు చివరికి కోవా ముద్దగా మారతాయి ఈ కోవా పావుకిలో తూగుతుంది.)

ఖర్జూరపండ్ల కేక్

కావలసిన వస్తువులు

మెత్తటి తాజా కర్జూర పండ్లు -250 గ్రా, పాలు -1 1/2 లీటర్లు
చక్కెర -150 గ్రా, జీడిపప్పు పలుకులు-50 గ్రా, నెయ్యి/డాల్డా -50 గ్రా

తయారు చేసే పద్ధతి

ఖర్జూర పండ్ల లోపలి గింజల్ని తీసివేయాలి. అరలీటరు పాలను విడిగా స్టౌమీద వెచ్చచేయాలి. ఇందులో ఖర్జూర పండ్లను చేర్చి గట్టిపడేవరకూ కలుపుతూ వుంచాలి. ఈ ముద్దను నెయ్యి లేదా డాల్డాతో దోరగా వేగనివ్వాలి.



వేగిన ఈ మిశ్రమంలో సరిపడేంత చక్కెర కలిపి గుండ్రటి వెడల్పాటి గిన్నెలో గుమ్మరించి సమానంగా అదుముకోవాలి (ముందుగా ఖాళీ గిన్నెకు నెయ్యిగానీ డాల్డాగానీ రాసినట్లయితే కేకులు సులభంగా వూడి వస్తాయి).

చల్లారిన తరువాత ఈ ముద్దను కేకులుగా మనకు నచ్చిన ఆకారంలో కత్తిరించుకోవచ్చు. మిగిలిన లీటరు పాలతో బాసుంది తయారు చేసుకోవాలి. సన్నటి సెగపై పాలను బాగా చిక్కబడేవరకూ కాగనిచ్చి, ఆ తరువాత మిగిలిన పంచదార, యాలకుల పొడి, జీడిపప్పు చేర్చాలి. చివరగా ఒక పళ్లెంలో ఈ బాసుందిని కుమ్మరించుకోవాలి. తయారైన కేకులను బాసుందిపై పేర్చాలి. కేకులపై జీడిపలుకులు, మిగతా డ్రైఫ్రూట్స్ (అవసరమనిపిస్తే) అమర్చితే ఈ స్వీటు తినడానికే కాకుండా కంటికి కూడా ఇంపుగా కనిపిస్తుంది.

(ఈ ఖర్జూర పండ్ల కేకుల్ని చలికాలంలో వేడివేడిగా వడ్డిస్తే పసందుగా ఉంటాయి.)



పక్షుల ఆసుపత్రి

కొంతమంది శనివారం కోసం వారమంతా ఎదురుచూస్తుంటారు. ఉపవాసం వుండడానికి... అంటూ కారణం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదనుకుంటా. అయితే మన దేశ రాజధాని ఢిల్లీలో పక్షులు కూడా ఆ రోజు ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తుంటాయి. అయితే కారణం మాత్రం వేరు. ఆరోజుతో ఆసుపత్రి నుంచి వాటికి స్వేచ్ఛ లభిస్తుంది. అందుకోసం. మరి ఈ వివరాలేంటో చూద్దామా!





ఢిల్లీలో వున్న పక్షుల ఆసుపత్రి శనివారం నాడు మరింత సందడిగా వుంటుంది. ఎందుకంటే ...పలు కారణాలవల్ల గాయపడిన చిలుకలు, పావురాళ్లు, కాకులు, నెమళ్లు, పిచ్చుకలు, గద్దలు...ఇవి అవి అని కాదు..... అన్నిరకాల పక్షులకు ఇక్కడ చికిత్స చేస్తారు. అవి కోలుకున్నాయి అనుకున్నాక వాటిని సరిగ్గా శనివారం రోజు వాటిని వదిలేస్తారు. గాయం మానిపోయిన కాలితో ఎంచక్కా నడుస్తూ...రెక్కతో హాయిగా ఎగురుతూ గగనతలంలోకి దూసుకెళ్లే పక్షులను చూస్తుంటే వైద్యులకే కాదు సందర్శకులకు కూడా తెలీని సంతోషం ఆవరిస్తుంది.

ఇన్ని వివరాలు తెలుసుకున్నాక...ఒక సందేహం కలగడం సహజం. ఈ పక్షుల ఆసుపత్రిని ఎవరు ఎప్పుడు నిర్మించారు? అని. జైనమతానికి చెందిన లాలాలాకోమాల్ గోటే వాలే అనే పెద్దమనిషి 1926వ సంవత్సరంలో పక్షుల ఆసుపత్రిని ప్రారంభించారు. ప్రమాదం వల్లే గాయపడ్డాయో, మరేదైనా పెద్ద పక్షి ముక్కుతో పొడవడంవల్ల గాయపడ్డాయో తెలీదుగానీ... గాయాలతో గిజగిజలాడిపోతున్న పిట్టలను కాపాడ్డానికి ఆయన ఆసుపత్రిని మొదలెట్టారు. ఆరోజుల్లో ఎక్కువగా జైనమతస్తులే ముందుకొచ్చి ఆసుపత్రి నడపడానికి కావాల్సిన డబ్బును విరాళాల రూపంలో ఇచ్చారు. గోటేవాలే తన ఇంట్లోనే ఒక గదిని ఆసుపత్రిగా మార్చేసి వాడసాగారు. ఇంతచేసినా గాయపడిన పక్షులు దొరకడమే ఆయనకు కష్టంగా వుండేది. అస్వస్థతతో వున్న పక్షులు దొరకడం అంత సులభం కాదన్న విషయం ఆయనకు అప్పుడుగానీ తెలీలా! కానీ పక్షులు అస్సలు గాయపడవా? అంటే అది నిజం కాదు. ఎక్కడో ఒకచోట ప్రమాదాల బారిన పడుతూనే వుంటాయి. కానీ వాటిని ఆసుపత్రి దాకా తెచ్చేవారెవరు? దాంతో ఆయనకు ఒక ఐడియా వచ్చింది. తన దగ్గరకు గాయపడిన 12 పక్షులను తీసుకొస్తే ఒక చక్కటి పావురాయిని బహుమతిగా ఇస్తానని ప్రకటించారాయన. స్వలాభం లేనిదే ఏ పనీ చేయని మనుషులలో అప్పుడు కొంచెం కదలిక వచ్చింది. బహుమానానికి ఆశపడి జనం గాయపడిన పక్షులను వెదికి మరీ తీసుకొచ్చి ఆయనకు ఇవ్వడం మొదలెట్టారు. ఈయన సంతోషంగా వాటికి చికిత్స చేసి ఆరోగ్యవంతులయ్యాక వదిలిపెట్టడం మొదలెట్టాడు. అలా మొదలైన పక్షుల ఆసుపత్రి ఇప్పుడు ఒకేసారి వేలాది పక్షులకు చికిత్స చేయడానికి వీలుగా అభివృద్ధి చెందింది. ఇవాళ 10, 000 పక్షులకు చికిత్స అందిస్తున్నారు. రోజుకు 70-80 పక్షులను ఇక్కడకు వైద్యం కోసం తీసుకొస్తారు. గాయపడినవి కావొచ్చు...రకరకాల జబ్బులతో బాధపడేవి కావొచ్చు. ఒక్కోసారి వయసైపోయి కళ్లు కనిపించని పక్షులను, క్యాన్సర్ సోకిన వాటిని కూడా ఇక్కడకు తీసుకొస్తుంటారు, చికిత్స నిమిత్తం ఇక్కడ చేర్చిన వాటిని చూడ్డానికి వారంలో ఒకరోజున అనుమతి వుంటుంది. సందర్శకులు తమకు తోచిన సాయం అందించొచ్చు.

ఇక్కడో తమాషా వుంది! మామూలు ఆసుపత్రిలో వలెనే ఇక్కడ కూడా అన్ని రకాల విభాగాలు వున్నాయి. ఆపరేషన్ థియేటర్ వుంది. సర్జరీ తర్వాత పక్షులను ప్రతినిత్యం జాగ్రత్తగా చూసుకోవడానికి ఇంటెన్సివ్‌కేర్ యూనిట్ వుంది. తీవ్రమైన అనారోగ్యం నుంచి కొద్దిగా బయటపడ్డ వాటిని మరో చాంబర్‌కు మారుస్తారు. అక్కడ పూర్తి స్వస్థత చేకూరాక వాటిని స్వేచ్ఛగా వదిలేస్తారు. అదీ శనివారం రోజున.

గోటేవాలే కుటుంబసభ్యులే ఈనాటికీ ఈ ఆసుపత్రిని నడుపుతున్నారు. గాయపడిన పక్షులకు ప్రేమతో కూడిన చికిత్స, ఆహారం అందిస్తూ ఓదార్చుతున్నారు. ఇంత అరుదైన ఆసుపత్రి గురించి మనం వినివుండంకూడా. ★

టీనేజ్

అవధులు లేని స్నేహాలు ప్రతికూల ప్రభావాలు

కంప్యూటర్, ఇంటర్నెట్... పల్లె ముంగిట సైతం ఆవిష్కరించిన విజ్ఞానవారధులు. ఉన్నత మధ్య తరగతి కుటుంబాల్లో ఈ రెండూ తెలియని, ఉపయోగించని పెద్దలు, పిల్లలు ఈ రోజుల్లో అరుదుగానే వుంటారు. ఇంటర్నెట్ వినియోగం జీవితాల్లో విడదీయరాని భాగమైపోయింది. కంప్యూటర్ వున్న ఇంట్లో ఇంటర్నెట్ ఉండటం సర్వసాధారణం. నాణేనికి రెండువైపులు వున్నట్లే కంప్యూటర్, ఇంటర్నెట్ వల్ల ఉపయోగాలు, అపాయాలు రెండూ వున్నాయి. ముఖ్యంగా ఇటీవల విస్తరించిన, విస్తరిస్తున్న సోషల్ నెట్‌వర్క్‌ల ప్రభావం టీనేజి పిల్లలపై అధికంగా పడుతోంది. అంతకుమించి హాని చేస్తోంది. 'సైబర్ హింస' బారిన పడి ప్రతికూల ప్రభావాలకు లోనవుతున్నారు. చదువులకు దూరమవుతూ మానసిక సమస్యలకు గురవుతున్నారు. దీనిలో తల్లిదండ్రుల పాత్రకూడా తక్కువేమీ కాదు.

ఇంటర్నెట్ వినియోగం పిల్లలను మానసికంగా దెబ్బతీస్తున్నట్లు సర్వేలు తెలుపుతున్నాయి. ఇంటర్నెట్ వినియోగంలో కొన్ని అవాంఛనీయ వెబ్‌సైట్లలో అశ్లీల, హింసాత్మక దృశ్యాలను కూడా వీక్షిస్తున్నారు. దీనివల్ల అనేక ప్రతికూల అనుభవాలు ఎదురవుతున్నాయి. వైరస్, స్పామ్ దాడులతోపాటు సైబర్ మాఫియా ప్రభావానికి గురవుతున్నారు. ఇంటర్నెట్‌ను సక్రమంగా వినియోగించని పిల్లలు మానసికంగా దెబ్బతినే ప్రమాదముందని, తల్లిదండ్రులు జాగ్రత్తగా వుండాలని, ఆన్‌లైన్‌లో వారి అలవాట్లు, హాబీలను కనిపెడుతుండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

తమ పిల్లలు రోజూ ఇంటర్నెట్ వినియోగిస్తున్నారని చాలామంది తల్లిదండ్రులకు తెలుసు. వారు గేమ్స్ ఆడుకుంటున్నారనో, తమ స్టడీస్‌కి సంబంధించిన మెటీరియల్ కోసం నెట్ ఉపయోగిస్తున్నారనో, లేకపోతే తమ స్నేహితులతో కబుర్లు చెప్పుకునేందుకు ఇంటర్నెట్ వాడుతున్నారనో భావిస్తుంటారు. ఆశ్చర్యకరమైన విషయమేమంటే తమ పిల్లలు ఇంటర్నెట్‌ను సక్రమమైన మార్గంలో ఉపయోగించడంలేదనే సంగతి వారికి తెలియదు. తెలుసుకునేంత సమయం కూడా వారికి వుండదు. అయితే మూడింట ఒకవంతు మంది మాత్రమే ఇంటర్నెట్ వినియోగంలో పిల్లలు ఎంత సమయం గడుపుతున్నారు. ఏం చేస్తున్నారనే విషయాలను పరికించడం, నియంత్రించడం చేస్తున్నారని పలు సర్వేలు తెలుపుతున్నాయి.

ఈ వల (నెట్) లో చిక్కుకున్న టీనేజర్లు గంటల తరబడి కంప్యూటర్లకు అతుక్కుపోతూ అనేక విధాలుగా నష్టపోతున్నారు. క్రమేణా చదువు పట్ల నిర్లక్ష్యం, ఇతర విషయాల పట్ల దృష్టి సారించడం మొదలవుతోంది. ఆర్కుట్, ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటి సోషల్ నెట్‌వర్క్ సైట్లలో టీనేజర్లు లెక్కకు మించి వున్నారు. అవధులు లేని స్నేహం రంగుల ప్రపంచంలో విహరింపచేస్తోంది. అంతేకాకుండా ముఖ పరిచయం లేని వ్యక్తులతో ఏర్పడే స్నేహం వల్ల అనేక ప్రతికూల ప్రభావాలకు లోనుకావాల్సివస్తోంది. అత్యంత వేగంగా విస్తరిస్తోన్న ఈ విష సంస్కృతి చిన్నారుల జీవితాల్లో విషాన్ని చిమ్ముతోంది.

ఈ అతి అలవాటు వల్ల భుజాలు, ముంజేతులు, మణికట్టు, చేతివేళ్ళ భాగాల్లో నొప్పులతో బాధపడే వారి సంఖ్య పెరుగుతోంది. వీరిలో అనేకమందికి కంటి సమస్యలు కూడా పెరుగుతున్నాయి. పిల్లల భావోద్వేగాలపై ఇంటర్నెట్ విపరీత ప్రభావం చూపుతుందని ప్రముఖ బహుళజాతి కంపెనీలో పనిచేస్తున్న ఒక ఐటీ నిపుణుడు పేర్కొన్నారు. ఇమెయిల్స్, చాటింగ్, సోషల్ నెట్‌వర్క్ బాతాఖాని, వీటితోడు అశ్లీల సాహిత్యమే దీనికి కారణమని ఆయన విశ్లేషించారు. అందువల్ల ఇంటర్నెట్‌లో పిల్లల కార్యకలాపాల గురించి తల్లిదండ్రులు తెలుసుకోవాలని, వారి పట్ల అప్రమత్తంగా వుండాలని చెప్పారు. ఇంటర్నెట్ సేఫ్టీ అడ్వకేట్ ఎఫెండీ ఇబ్రహీం మాట్లాడుతూ పిల్లలు ఇంటర్నెట్‌లో ఏం చూస్తున్నారో, ఏం సెర్చ్ చేస్తున్నారో తల్లిదండ్రులకు తెలియదు. ఈ విషయంలో తల్లిదండ్రుల నియంత్రణ, జోక్యం మరింత ఎక్కువగా వుండాలని చెప్పారు.

పిల్లలు ఎక్కువ సమయం కంప్యూటర్‌తో, ఇంటర్నెట్‌తో గడపడానికి తల్లిదండ్రుల పాత్ర కూడా కారణమవుతోంది. ముఖ్యంగా తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగులైనప్పుడు ఇటువంటి సమస్య కొంత ఎక్కువగానే కనిపిస్తోంది. తల్లిదండ్రులు పిల్లలకు తగినంత సమయం కేటాయించకపోవడంతో వీరు ఒంటరితనానికి లోనవడం, కంప్యూటర్- ఇంటర్నెట్‌కు బానిసవడం, కొత్త పరిచయాలకోసం తపించడం, అవి కాస్త విషమిస్తే మానసిక వ్యథకు గురవడం- ఈ పరిణామాల వల్ల యువత నిర్వీర్యమవుతోంది. సరదాగానో కాలక్షేపంగానో మొదలైన పరిచయాలు ప్రేమలకు, ఇతరత్రా వ్యవహారాలకు దారితీస్తున్నాయి. పిల్లలకు ఒక లక్ష్యాన్ని నిర్దేశించడంలో, ఆ వైపు నడిపించడంలో తల్లిదండ్రులు వారికి ప్రేరణనివ్వాలి. అత్యధిక సమయాన్ని కంప్యూటర్, నెట్‌తో గడపడం వల్ల విలువైన సమయం ఎలా వృథా అవుతుందో పిల్లలకు తెలియజెప్పాలి.

పిల్లలను ఈ విషవలయం నుండి తప్పించే బాధ్యత తల్లిదండ్రులపైనే వుంది. వారు ఏ రకమైన సైట్లు చూస్తున్నారు. ఎవరితో చాటింగ్ చేస్తున్నారు. ఏ సమయంలో చేస్తున్నారు. సోషల్ నెట్‌వర్క్‌లలో వారి మిత్రులకు సంబంధించిన వివరాలు అన్నింటినీ గమనిస్తుండాలి. పుస్తకాలు, కంప్యూటర్లే ప్రపంచం కాదు. లోకంలో నేర్చుకోవాల్సిన విషయాలు అనేకం వున్నాయి. ఆటపాటలు, చిత్రలేఖనం, రచనా వ్యాసంగం వంటి ఇతర విషయాల పట్ల కూడా వారికి ఆసక్తి కలిగించాలి. ఈ బాధ్యతను విస్మరించిననాడు పిల్లల అనైతికతకు, ఓ తరం శక్తియుక్తులు నిర్వీర్యమవడానికి కారకులు తల్లిదండ్రులే అవుతారు.

-రాజు.కె.ఎక్స్

సీరియల్

వియత్నాం వీరుడు
ఎన్గుయెన్ వాన్ట్రాయ్

జరిగినకథ:

కుయేన్ను వాన్ట్రాయ్ గాఢంగా ప్రేమించి వివాహమాడతాడు. పెళ్లికి ముందు కుయేన్కు ఎంతో ప్రేమగా ఉత్తరాలు కూడా రాస్తాడు. ఆమెకుకూడా వాటిని చదువుకోవడమంటే ఎంతో ఇష్టం. జీవితంలో అత్యంత సంతోషకరమైన రోజు వివాహమహోత్సవమొక్కటే అని చెప్పేవాడు ట్రాయ్. తర్వాత చుట్టపక్కాలను చూసిరావడం కూడా బావుంటుందనేవాడు. తీరా చూస్తే పెళ్లి రోజున తల వెంట్రుకలు కూడా కత్తిరించుకోకుండా వస్తాడు. తర్వాత మాత్రం! రోజు ఇంటికి ఆలస్యంగా వచ్చేవాడు. వచ్చాక కూడా ఏవో పటములు తయారుచేసుకుంటూ వుండేవాడు. ఒకసారి కుయేన్కు సుస్తీ చేస్తే దగ్గరుండి మరీ సపర్యలు చేస్తాడు. ఆఖరుకు స్నానాల గదికి నీళ్లుకూడా తీసుకెళ్లనిచ్చేవాడుకాదు. ఓ ఆదివారం ట్రాయ్తో కలిసి బయటకు వెళ్లాలనుకుంటుంది కుయేన్. అంతా సిద్ధంచేసుకొని అతనికోసం ఎదురుచూస్తుంటుంది. అప్పుడు రోడ్డుమీద ఏడెనిమిదిమంది పోలీసులు ట్రాయ్ను సంకెళ్లు వేసి తీసుకెళ్లడం చూస్తుంది. మొదట అతడిని గుర్తించలేకపోతుంది. ఈలోగా అతనే అరిచి తనను పోలీసులు అరెస్టుచేసి తీసుకెళ్తున్నారని చెప్తాడు. నెత్తుటితో అట్టగట్టిపోయిన అతని దుస్తులు చూచి కుయేన్ బాధపడుతుంది. పోలీసులు ట్రాయ్ని ఇంటిలోపలికి తీసుకొస్తారు. వారు నోటికొచ్చిన ప్రశ్నలు వేయడం మొదలెడతారు. ఆ తర్వాత...

కథనం: **ఫాన్-థి-కుయేన్**

ఆంధ్రానువాదం: **పాటూరి రామయ్య**

(రెండవ భాగం)

"నేను నీ మాదిరి కాదు, మనిద్దరి మధ్య కొండంత అంతరం ఉంది. నేను పిరికిపందవలె తల వంచను. బాంబులూ, బుల్లెట్లతో యాంకీలు ఎక్కడైతే మూకుమ్మడిగా జనాన్ని చంపుతూ మారణహోమం గావిస్తున్నారో అక్కడే నిర్భయంగా జీవించడానికి యత్నిస్తాను".

తన చుట్టూ వున్న పోలీసులను లెక్క చేయకుండా హుందాగా మంచం తలగడవైపు వీపు ఆనించి కూర్చున్నాడు ట్రాయ్. తాను నిర్మించుకున్న ఆ గది చుట్టూ తిరుగుతున్నాయి ఆయన కళ్ళు. రెండు సంవత్సరాల కిందట తన మేనల్లుడి తోడ్పాటుతో ఒక్కొక్క రాయి, ఒక్కో తాటాకు సేకరించుకొని ఆ గదిని నిర్మించుకున్నాడు.

తదేకంగా నన్ను చూశాడు. ప్రేమానురాగాలు ఆయన కళ్ళ నిండా తొణికిసలాడాయి. నన్ను ఓదారుస్తూ ఏమో చెప్పాలనుకున్నట్టు నావైపు తిరిగి చూశాడు. ఆయన చూపిన ప్రేమాదరణలు జ్ఞాపకానికొచ్చాయి నాకు. నా మనస్సు విచారం, దుఃఖంతో నిండిపోయింది.

కుర్రతనం వలన, తగినంత అనుభవం లేకుండటవల్ల ఆయన్ను అర్థం చేసుకోలేకపోయినందుకు నన్ను నేనే నిందించుకున్నాను. కొన్ని సమయాల్లో ఆయన విశ్వాసాన్ని శంకించాను. ప్రతి విషయం ఇప్పుడు స్పష్టంగా అర్థమైంది. విప్లవం కోసం, సుఖం, హాయిని పరిత్యజించాడు. చివరకు వివాహం వదులుకోవడానికి కూడా సిద్ధమయ్యాడు.

మా పెళ్ళి వాయిదా వెయ్యాలని ఆయన ఎందుకు కోరిందీ ఇప్పుడు అర్థం చేసుకున్నాను. నాకు ఆయన దూరం కావాలని పన్నిన పన్నాగంగా అప్పుడు అర్థంచేసుకున్నాను. అనుమానించాను కూడా.

ఆహ్వాన పత్రికలు అందరికి పంపాను. వివాహం వాయిదా పడివుంటే ప్రజలు ఏమనుకునేవాళ్లు! తన వాదనలతో నన్ను ఒప్పించలేకపోయాడు. చాలాసేపు కూర్చొని ఇలా అన్నాడు ట్రాయ్.

'నీకు అర్థమయ్యేటట్లు ఎలా చేయగలను? సరే. ముందు మన పెళ్ళి జరిపిద్దాం. దయచేసి నన్ను అన్యధా భావించవద్దు. నిన్ను వేరు చేసి దూరమౌదామని నేనెప్పుడూ అనుకోలేదు. నిన్ను చాలా గాఢంగా ప్రేమించాను కుయేన్! ఇప్పుడు నామీద నీకు అమితమైన కోపం కదూ! ఒకప్పుడు నువ్వే నన్ను అర్థం చేసుకుంటావు.'

ఇప్పుడు ట్రాయ్ని అరెస్టు చేయడంతో నాకంతా అర్థమైంది. ఆ గదిలో ఒక మూల కూలబడివున్న నేను పెద్దగా ఏడ్చాను.

లోహాలను కనిపెట్టే చిన్న యంత్రాలతో సిద్ధమయ్యారు పోలీసులు. ఇంటి లోపలా, బైటా చాలాసేపు గాలించారు. కానీ విజయం పొందలేకపోయారు.

వాళ్ళంతా గుంపుగా వచ్చి ట్రాయ్ని చుట్టుముట్టి కూర్చున్నారు. పోలీసు అధికారి నన్ను ఇలా అడిగాడు.

'నీభర్త ప్రేలుడు సామాగ్రి ఎక్కడ దాచిందీ నీకు తెలుసా? ఇంట్లో ఏవైనా దాచి వుంచేందుకు అతడు ప్రయత్నిస్తున్నట్లు ఎప్పుడైనా చూశావా?

ఏడుస్తూనే ఇలా జవాబిచ్చాను.

'ఆయన పనిపాటల గురించి నాకేమీ తెలియదు. ఏదైనా దాచివుంచేందుకు ప్రయత్నిస్తున్నట్లు నేను చూడలేదు.'

'ఈ నేరాన్ని అంగీకరించకపోయినట్లయితే ఈ గదిలోనే చచ్చేంతవరకు నీ భర్తను కొడ్తాను'.

'నాకేమీ తెలియదు' అన్నాను.

'నీవు ప్రేలుడు సామాగ్రి ఎక్కడ దాచి వుంచావో చెప్పు. అలా చెప్పేవా ఈ ఇల్లు నీకు స్వర్గసీమ అవుతుంది. నిరాకరించావా ఇదే నీకు

నరకకూపమవుతుంది. ఇక్కడే నువ్వు చస్తావు'.

'ప్రేలుడు సామాగ్రి ఎక్కడ వుండేది నాకు తెలియదు'.

వాళ్ళు ఒక్కుమ్మడిగా దురుసుగా వచ్చి ట్రాయ్ మీద పడ్డారు. చితకగొట్టారు. కరెంటుతో హింసించారు. అది భరించనలవి గాని హింస. ఈ హింస చాలదన్నట్లు, మళ్ళీకొట్టి, నులిమి పడకపై క్రూరంగా పడత్రోశారు. నేను చూస్తూ కూర్చొని ఉండలేకపోయాను. నా హృదయాన్ని ఆవరించిన భయం వదిలింది. ముష్కరులను అడ్డుకుందామని ముందుకు వెళ్ళాను. ఆ ముఠాలో ఒకడు నన్ను కావటేసి పట్టుకున్నాడు. కుర్చీ దగ్గరకు లాక్కొని వెళ్ళాడు. నా భుజాలను కిందికి అదిమి ఆ కుర్చీలో కూర్చోబెట్టి నా పక్కనే కూర్చున్నాడు. ట్రాయ్‌ని కొరడాలతో కొట్టారు. కేకలేస్తూ గోల చేయడం మొదలెట్టాను. తుపాకీ సిద్ధం చేసి నాకు గురిపెట్టి వుంచారు.

కొరడాలతో కొట్టడం ఆపి ట్రాయ్‌ని మళ్ళీ అడిగారు.

'పేలుడు సామాగ్రి ఎక్కడుంది?'

గాలి బాగా లోపలికి పీల్చాడు ట్రాయ్. ఇంతకు ముందు కంటే పెద్దగా ఇలా అన్నాడు.

'తెలియదని చెప్పాను. మీరు ఇప్పటికి తెలుసుకోవాలంటే యాంకీలు ఎక్కడ ఉన్నారో అక్కడికి వెళ్ళండి. అక్కడే మీరు అడిగే ప్రేలుడు సామాగ్రి ఉంటుంది.'

ఈసారి పోలీసు అధికారి తానే స్వయంగా ట్రాయ్‌ని కొట్టడానికి మొదలెట్టాడు. ఆ ముష్కరుల చేతుల్లోంచి ఒక కొరడాను హఠాత్తుగా లాక్కున్నాడు. కొరడా తాడుతో తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలకు ట్రాయ్ శరీరం బాగా పొంగి పోయింది.

దెబ్బ దెబ్బకూ మధ్య గుచ్చి గుచ్చి ప్రశ్నలడిగారు. ఇలా ఒక గంటపైగా చిత్రహింసలు పెట్టారు. అయినా ఫలితం పొందలేకపోయారు. ట్రాయ్‌ని అవతలకి తీసుకెళ్ళమని అధికారి ఉత్తర్వు చేశాడు.

గొంతు పెద్దది చేసి నాతో ఇలా అన్నాడు ట్రాయ్

'ఏమీ బాధపడవద్దు కుయేన్, బంధువుల దగ్గర వుండేందుకు ప్రయత్నించు'

ఆయన బట్టలు పేలికలయ్యాయి. ఎద, ముఖం రక్తం కారుతోంది.

తలుపు రెక్క సందు చేసుకొని నావైపు చూశాడు. బలవంతాన ఒక్క చిరునవ్వు నాకు అందించాడు. ఆయన దగ్గరగా వెళ్ళేందుకు అడ్డం వున్న ఒక పోలీసు వాడితో పెనుగులాడాను. ఆ దుర్మార్గుడు నా మెడ గట్టిగా నొక్కి పట్టుకున్నాడు. నేను పెద్దగా అరిచాను.

'నిన్ను గాఢంగా ప్రేమిస్తున్నాను ట్రాయ్. గాఢంగా ప్రేమిస్తున్నాను'.

పోలీసు అధికారి నావైపు తిరిగి ఇలా అన్నాడు.

'ప్రేమించడం, జాలిపడటం అంతా మర్చిపో. ఇంకో మొగుణ్ణి కట్టుకోవడానికి ప్రయత్నించు. వీడు చేసిన నేరానికి మరణమే తగిన శిక్ష.

రాత్రి పదకొండు గంటల తర్వాత పోలీసులు మళ్ళీ వచ్చారు. వాళ్ళు నాతో ఇలా చెప్పారు.

'నీభర్త నిన్ను చూడాలని కోరుతున్నాడు'

ట్రాయ్‌ని చూడాలన్నా, భోజనం అదీ తీసుకెళ్ళాలన్నా ఆయన్ను ఎక్కడ నిర్బంధించి పెట్టారో తెలుసుకొనడం అవసరం. వెనకా ముందు ఆలోచించకుండా వాళ్ళతో కలిసి కారులో వెళ్లాను. కొంతసేపటికల్లా ఒక సందులోకి తీసుకెళ్ళారు. అక్కడ ఒక విద్యార్థినిని అరెస్టు చేశారు. మా ఇద్దర్నీ పట్టణ పోలీసు ప్రధాన కార్యాలయానికి తీసుకెళ్ళారు.

ఆ అమ్మాయిని ఒక గదిలో గుచ్చి గుచ్చి ప్రశ్నలడిగారు. అప్పుడు నేను గ్రహించాను. ట్రాయ్ కార్యకలాపాలతో ఈమెకు కూడా సంబంధం ఉందని అనుమానించారు కాబోలు! ఆ రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత నన్ను కూడా అనేకమైన ప్రశ్నలడిగారు.

ఒక పోలీసు సూపరింటెండెంటు ఇలా అడిగాడు.

'నీ భర్త కార్యకలాపాలను గూర్చి నీకేమైనా తెలుసా?'

'తెలియదు'

'మీకు పెళ్ళి అయి ఎంతకాలమైంది'

'సరిగ్గా పందొమ్మిది రోజులు'

'అబ్బ! పాపం! నవదంపతులు! నువ్వూ ట్రాయ్ హాయిగా, సుఖంగా గడపవలసిన రోజులని నీకు తెలియదా?'

'అవును'

"ఊఁ! అవును మరీ! నీకు తెలిసిన ప్రతి విషయాన్ని దాచిపెట్టకుండా చెప్పు. హాయిగా, సుఖసంతోషాలతో గడపాల్సిన మీ జీవితాలకు ఎలాంటి కీడూ వాటిల్లదు".

వాడు చేతుల కుర్చీలో కూర్చొని అటూ ఇటూ తిరుగుతూ, ఆపుకుంటూ ఆవులించాడు. వాడు వర్తి ఎలుక మొహంవాడు. నల్లమందు తినే అలవాటువల్ల వాడి ముఖం అలా అయింది.

ఇంకా ఇలా అన్నాడు.'ట్రాయ్ తరచుగా ఎవరిని పిలుచుకొస్తుంటాడు?'

'రోజంతా పనిజేసేవాడు. కొన్ని సమయాల్లో సాయంత్రం పూట కూడా పనిచేసేవాడు. ఎప్పుడో గాని బైటికెళ్ళడు. ఒక్కొక్కప్పుడు వీధుల్లోనే షికారు చేస్తూ గడిపేవాడు. ఆయనను తరచుగా కలుసుకునేవాళ్లెవళ్ళూ నాకు తెలియదు.'

'పోనీ ఇంకెవరైనా అతణ్ణి చూడ్డానికి వచ్చేవాళ్ళా?

'ఒకసారి మాత్రం సంగీతం, పాటలు పాడుకోడానికి ఒకతనువచ్చి పిలుచుకెళ్ళాడు. కొన్ని సమయాల్లో ఆయన అదనపుపని చేసేందుకు కూడా వెళ్తుంటాడు'.

'మా పెళ్ళి ఐనప్పటి నుంచీ ఆయన స్నేహితులను గురించి నాకు తెలీదు'.

'జ్ఞప్తికి తెచ్చుకోవడానికి ప్రయత్నించు. నీకు తెలిసిన ప్రతి విషయాన్ని నాకు చెప్పు. ఏమీ మరుగు పర్చకుండా చెప్తేనే నీ భర్తను వదిలిపెట్టేది. ఆ విషయం గుర్తుంచుకో. ఇంతకుముందే నేను ట్రాయ్‌ని కలుసుకొన్నాను. ఇప్పుడు నిన్ను అడుగుతున్నా, నిజం చెప్పు. మీరు మంచివాళ్ళు, మిమ్మల్ని గురించి ఆలోచిస్తున్నప్పుడల్లా నేను చాలా బాధపడుతుంటాను."

డెస్కు వైపు వంగి ఒక ఫోటో తీశాడు. పెళ్ళి రోజు నేనూ ట్రాయ్ కలిసి తీయించుకున్న ఫోటో అది. నేను గౌను ధరించి ఉన్నాను. ఆ గౌను మీద నీలిరంగు పువ్వులూ అవీ వున్నాయి. ఆ ఫోటోలో ట్రాయ్ ప్రక్కనే నిల్చొని ఉన్నాను.

పోలీసు సూపరింటెండెంటు ఇలా అన్నాడు.

'నిజంగా ఇది మీబోటి యువ దంపతుల హృదయాలను నులిమివేస్తుంది. అటువంటిది ఈ ఉద్యోగం. ఈపాడు ఉద్యోగంలో చాలాకాలం బట్టి ఉన్నాను. ఐనప్పటికి మీ బోంట్ల కుటుంబాలు హాయిని, సుఖాన్నీ తిరిగి పొందేటట్టు చేశాను. మీరు నన్ను నమ్మండి. ట్రాయ్ నాయకులూ, అతని సహచరులూ ఎక్కడ వున్నదీ పట్టుకోవడానికి మాకు సహాయపడండి. ప్రేలుడు సామగ్రి ఎక్కడ దాచివుంచారో తెలియజేయండి. నిజం చెప్పినట్లయితే మీరు మళ్ళీ ఒకటై హాయిగా జీవించగలుగుతారు".

నేనిలా చెప్పాను.

'ఆయనకు సంబంధించి ఇతర విషయాలు నాకేమీ తెలియవు. ఫ్యాక్టరీలో ఉద్యోగం ఇంటి పనుల్లో సతమతమవుతున్నాను. నేను చెప్పేది నిజం. కాదనుకుంటే బాచ్ట్యూయాట్ ఉన్ని మిల్లులో ఒకసారి అడిగి తెలుసుకోండి. నన్ను గురించి సమాచారమంతా అక్కడ తెలుస్తుంది. ఆదివారాల్లో కూడా పని చేస్తుంటాను. ప్రతిరోజూ పన్నెండు గంటలు వంతున వారం రోజులూ మిల్లులో కష్టపడి పనిచేస్తుంటాను.'

పోలీసు సూరింటెండెంటు నన్నూ, నాతో బాటు వున్న ఆ అమ్మాయిని ప్రశ్నలు అడగడం మానివేశాడు. ట్రాయ్‌కి ఎక్కడెక్కడ సంబంధాలున్నదీ తెలుసుకోడానికి అన్వేషిస్తున్నాను.

నడిరేయి ఐంది. మమ్మల్ని తీసుకెళ్ళి ఒక గది చూపించాడు. నిజంగా ఆ గది భయనకంగా ఉంది. అది చిత్రహింసా గృహం. హింసాకాండకు ఉపయోగించే పరికరాలు ఉన్నాయి అక్కడ. వాటన్నిటినీ మాకు చూపించాడు.

(తరువాయి భాగం వచ్చేవారం)



సియోల్ నగరం దక్షిణద్వారం

సుందరసీమ సియోల్

మామూలుగా విదేశీయులు, ముఖ్యంగా పడమటి దేశాలవారు వ్యాపార పనుల నిమిత్తమే దక్షిణకొరియా సందర్శిస్తూ వుంటారు. వ్యాపారపు లావాదేవీలకు కూడలి స్థలం సియోల్ పట్టణమే కాబట్టి ఆ నగరం సందర్శించక ఎటూ తప్పదు. అయితే అక్కడకు అడుగెట్టాక ఆకట్టుకొనే అంశాలు అన్నీ ఇన్నీ కావు... చూసి తీరాల్సిందే.



సియోల్ టవర్

సుందర పర్వత శ్రేణులతో నిండిన దేశం కొరియా. ఎటు చూసినా దూరం నుంచి సూర్యరశ్మిలో మెరుస్తున్న ఎత్తయిన పర్వత శిఖరాలే దర్శనమిస్తాయి. ఎత్తయిన పర్వతాలతో, దట్టమైన అడవులతో, సుందరమైన నదులతో చక్కని ప్రకృతి సంపదతో సందర్శకులను పరవశింపచేసే దేశం దక్షిణ కొరియా. భూభాగం వైశాల్యం 98,955 చదరపు కిలోమీటర్లు మాత్రమే. మహా వుంటే న్యూజిలాండ్ అంత వుంటుంది. అయినా కొరియా ప్రత్యేకత కొరియాదే. కొరియాకు 5 వేల సంవత్సరాలకు మించిన పూర్వచరిత్ర వుంది. తనదంటూ చెప్పుకోదగ్గ విశిష్టమైన సంస్కృతీ సంప్రదాయాలున్నాయి.

చారిత్రకంగా పరిశీలిస్తే కొరియా లోగడ చైనా వారి దండయాత్రలకు... జపాన్‌వారి యుద్ధకాంక్షకు... మంగోలుల దాడులకూ గురైంది. అయినా ఇంతమంది దురాక్రమణలనూ దండయాత్రలనూ తట్టుకొంటూ నిలబడ్డ చరిత్ర కొరియాకు వుంది. తమ వ్యక్తిత్వాన్ని సంస్కృతినీ కాపాడుకున్న ఘనత కొరియన్లకు వుంది. కొరియావారి జీవనవిధానం ఒక విధంగా చైనా జపాన్‌వారి జీవన విధానాలను పోలివుంటుంది. అయినా కొరియన్ల ప్రత్యేకత కొరియన్లదే.

మూలపురుషుడు

కొరియావారి మూలపురుషుడు టాంగున్. ఇతడే కొరియన్ల మూలపురుషుడుగా వారు నమ్ముతారు. అంతే కాక ప్రపంచాన్ని ఏలిన మొదటి మానవ చక్రవర్తి టాంగున్ అని కూడా కొరియన్లు విశ్వశిస్తారు. కొరియాకు మాత్రం చాలా ప్రాచీనమైన చరిత్ర వుందని పరిశోధకులంతా అంగీకరించిన విషయమే. కొరియన్లకు మతవిశ్వాసాలు కూడా ఎక్కువే. విదేశీయులను వీరు ఎంతగానో ఆదరిస్తారు.

ముఖ్య ఆకర్షణ

కొరియా వెళ్లినవారిని ముఖ్యంగా ఆకర్షించేది సియోల్ నగరమే. "నీకొక గుర్రం వుంటే చెజూ ద్వీపం చుట్టిరావటానికి పంపించు. నీకొక కొడుకుంటే సియోల్ నగరం చూడటానికి పంపించు" అని కొరియాలో ఓ సామెత వుంది. ఈ సామెత అక్షరాలా నిజమేనని చెప్పుకోవచ్చు. చెజూ ద్వీపం ఆకుపచ్చని గడ్డితో కళకళలాడుతూ వుంటుంది. గుర్రాలకు చక్కని మేత దొరకుతుందక్కడ. అలాగే సియోల్ సుందరమైన నగరం. అందమైన పార్కులతో, చూడచక్కని మ్యూజియంలతో, బజార్లతో శోభిల్లుతూ వుంటుంది. ఎవరికైనా సియోల్ నగర సందర్శనం చక్కని అనుభూతినే కలిగిస్తుంది. మధురమైన స్మృతులనే మిగుల్చుతుంది. ఒకసారి సియోల్‌ను దర్శించినవారు మరి దాన్ని వదిలిపెట్టి వెళ్ళరేమో అనిపిస్తుంది. అందుకే గడిచిన పది సంవత్సరాలలో ఈ నగరజనాభా ఇంతింతనకుండా పెరిగిపోయింది. ప్రపంచంలో అత్యధిక జనాభాకల నగరాలలో సియోల్ మూడోస్థానం ఆక్రమిస్తుంది.

ఫోక్ మ్యూజియం



హన్ నది

సియోల్ టవర్

నామ్‌సన్, వుగక్‌సన్ అనే రెండు పర్వతాల మధ్యగా అమరివున్న అందమైన నగరం సియోల్. నిజానికి సియోల్‌నగర సౌందర్యాన్ని తనివితీరా చూడాలంటే సియోల్‌టవర్ మీద నుంచి చూడాల్సిందే.

నామ్‌సన్ వుగక్‌సన్ పర్వతాలు ఒక విధంగా సియోల్‌నగర సౌందర్యానికి రక్షణ కలిగిస్తూ కాపలా కాస్తున్నాయనే చెప్పుకోవాలి. అసలీ పర్వతాలే సౌందర్యసీమలు. ఈ పర్వతాలపై వున్న పార్కులు, తోటలు, కోటలు సందర్శకులు విధిగా చూడవలసిన సుందరస్థలాలు. ఈ తోటలు, దొడ్లు, కోటలవల్ల ఈ పర్వతాల సౌందర్యం ఇనుమడిస్తోందా, లేక కొండల ప్రకృతి సౌందర్యపటిమవల్లే మిగతాస్థలాలన్నీ రాణిస్తున్నాయా అన్నది సందర్శకులు ఎవరికివారే తేల్చుకోవలసిన విషయాలు.

హన్‌నది విహారాలు

ఈ సుందర పర్వతశ్రేణులు తర్వాత సందర్శకులను అమితంగా ఆకర్షించేది హన్‌నది. సియోల్ నగరానికి ఆభరణం లాంటిది ఈ నది. హన్‌నది మీదున్న అనేక వంతెనలు సౌందర్యప్రియులకు సమావేశస్థలాలు. హన్‌నది వొడ్డునవున్న పచ్చికబయళ్ల యువతీయువకులకు సంకేత స్థలాలుగా భావిస్తూ వారికి కావలసినంత ఏకాంతాన్ని ప్రసాదిస్తూ వుంటాయి. హన్‌నదిలోని పడవ విహారాలను గురించి ఇహచెప్పే పనేలేదు. నిర్మలమైన ఈ నీటిలో చక్కని పడవలో చల్లనిగాలిలో ప్రయాణం చేస్తుంటే ఏమిహాయిలేహలా అంటూ ఎవరయినా పరవశించిపోవాల్సిందే.

ఇసున్‌సిన్

సియోల్ సందర్శించినవారు తప్పకుండా సందర్శించాల్సిన వాటిలో సిటీహాల్ ప్లాజా ఒకటి. ఈ కట్టడం చుట్టూ వున్న ఫౌంటెన్లు సందర్శకులకు విశేషమైన ఆకర్షణ. సిటీహాల్ ప్లాజాకు ఉత్తరాన గల ఇసున్‌సిన్ విగ్రహం చూపరులను ఆకట్టుకోకుండా వుండలేదు. 16వ శతాబ్దానికి చెందిన ఈ కొరియా వీరుని నిలువెత్తు విగ్రహం వీరత్వం ఉట్టిపడుతూ ఠీవిగా నిలబడి సందర్శకులను ముఖ్యంగా విదేశీయులను మురిపిస్తూ వుంటుంది.

సియోల్‌లో మ్యూజియంలకు కూడా తక్కువలేదు. 1972వ సంవత్సరంలో నిర్మించిన నేషనల్ మ్యూజియం విజిటర్లు మిస్సవకూడనిది. ఈ మ్యూజియం సమీపంలోనే ఫోక్‌మ్యూజియం అని మరో మ్యూజియం కూడా వుంది. ఇదీ చూడదగ్గదే.

కొత్తపాతల మేలు కలయిక

సియోల్ మార్కెట్లో దొరకని వస్తువులుండవు. కొత్తపాతల మేలుకలయికను సియోల్ మార్కెట్లో చూడవచ్చు. ఒక పక్క పల్లెటూళ్ళ నుంచి బండ్లలో వస్తువులను పట్టుకొచ్చి అమ్ముతున్న గ్రామీణులు మరోపక్క అధునాతనమైన షోకడలతో వున్న డిపార్టుమెంటు స్టోర్లు. అన్నీ రద్దీగానే వుంటాయి. దక్షిణకొరియా గ్రామీణప్రాంతాలలో ఇప్పటికీ వారానికి ఐదురోజులు సంతలు జరుగుతూనే వుంటాయి. రైతులు కొత్తబట్టలు ధరించి బళ్ళమీద తాము పండించిన సరుకులను తెచ్చి ఈ సంతలలో విక్రయిస్తూ వుండటం అనాదిగా జరుగుతున్నదే. ఈ నాటికీ ఈ అలవాటు పోలేదు. మొత్తంమీద క్రయవిక్రయాల విషయాలలో సియోల్ మార్కెట్ హాంగ్‌కాంగ్ సింగపూర్‌లతో పోటీ పడుతూనేవుంది.

అధునాతన హోటళ్లు...

సియోల్‌చేరి సౌకర్యంగా బసచేయాలంటే ఏ విధమైన ఇబ్బందీ పడనక్కరలేదు. ఈ నగరంలో అధునాతనమైన హోటళ్లు అనేకం వున్నాయి. హిల్టన్, హ్యాట్ వగైరా హోటళ్లు అధునాతన నగరాలలోని అనేక నక్షత్రాల హోటళ్ళకు ఏ విధంగాను తీసిపోవు. అమిత ఫాషన్‌బుల్‌గా వుండే మినీ స్కర్టులు, మరీ అధునాతన వస్త్రధారణలను కొరియన్లు అంతగా ఇష్టపడరు. రోమ్‌లో వున్నప్పుడు రోమన్‌లాగే వుండాలన్నట్లు కొరియాలో కాలు పెట్టినప్పుడు వారి అభిరుచులనూ మన్నించక తప్పదుకదా? ★



సిటీ హాల్

ఈ-బుక్ ఈజీ క్లిక్

హస్త భూషణం పుస్తకం
వీడని ఓ నేస్తం పుస్తకం
చావులేనిది పుస్తకం
స్ఫూర్తిని నింపేది పుస్తకం
చైతన్యాన్ని రగిలించేది పుస్తకం
మధురానుభూతుల కలబోత పుస్తకం
అదో అలవాటు... అవసరం... బలహీనత... వ్యసనం... వెరసి ఇదో మంచి నేస్తం...
దేశం... భాష ఏదైనా ప్రపంచవ్యాప్తంగా పుస్తక ప్రియులందరికీ వర్తించే నగ్నసత్యం.

మరి అటువంటి పుస్తకానికి నేడు కాలదోషం పట్టనుందా? కాగితం పుస్తకాలకు బూజు పట్టవలసిందేనా? ఈ ప్రశ్నలకు సమాధానం కాలం నిర్ణయించాల్సిందే. దీనికి కారణం ఈ-బుక్స్ రంగప్రవేశం చేయడమే. 'పుస్తకం హస్త భూషణం' అనే రోజుల నుంచి 'ఈ-బుక్ ఈజ్ ద బెస్ట్' అనే రోజుల్లోకి వచ్చేశాం. రేపటి తరపు మీడియా డివైజ్‌లుగా ఈ 'ఈ-బుక్స్' వెలుగొందనున్నాయి.

-రాజు.కె.ఎక్స్

ఈ-బుక్స్... పుస్తకాల మాదిరిగానే ఎక్కడంటే అక్కడ చదువుకునేందుకు వీలుగా ప్రాచుర్యంలోకి వచ్చాయి. పాశ్చాత్య దేశాల్లో ఇప్పటికే అధికసంఖ్యలో వాడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా పుస్తకాభిమానుల నుంచి మంచి ఆదరణ పొందుతున్న ఈ 'ఈ-బుక్స్' పట్ల యువతరం మక్కువ చూపుతోంది. మిగిలిన దేశాలతో పోటీగా మనదేశంలోనూ ఈ ఈ-బుక్స్‌కు డిమాండ్ పెరుగుతోంది. ఈ-బుక్ రీడర్లలో ఎక్కువశాతం యువతీయువకులే వుండడం విశేషం. దీనికి కారణం సాంకేతిక విజ్ఞానం ప్రభావం వీరిపై అధికంగా వుండడమే. ప్రపంచం ఓ కుగ్రామంగా మారినవేళ విజ్ఞాన సమాజం అనే కల నిజమవుతోంది. ప్రచురణ రంగంపైనా సాంకేతికత తన ప్రభావాన్ని చూపుతోంది. ఆ సాంకేతికతలో భాగమే "ఈ-బుక్స్" ప్రాచుర్యం. వందలకొద్దీ పుస్తకాలను తనలో నిక్షిప్తం చేసుకొన్న ఈ-బుక్ చేతిలోవుంటే ఒక లైబ్రరీ మన వెంట వున్నట్లే. పుస్తకాలతోపాటు అంతర్జాతీయంగా వున్న పలు మ్యాగజైన్లు, పత్రికలను కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రపంచంలో ఏ మారుమూలన ఏ పుస్తకం విడుదలైనా కొనుక్కోవచ్చు. వీటిని చదువుకోవడంతోపాటు మామూలు పుస్తకంలోలాగ మార్జిన్లలో నోట్స్ కూడా రాసుకోవచ్చు. ప్రస్తుతం ఈ-బుక్స్ ప్రాచుర్యం పెరుగుతుండడంతో పుస్తకాల ప్రచురణలో పబ్లిషర్ల మధ్య పోటీ వున్నట్లే ఇ-బుక్ రీడర్స్ తయారీ సంస్థల మధ్య కూడా పోటీ మొదలైంది. ఒకదాన్ని మించి

ఒకటి అధునాతన ఫీచర్లతో కొత్తకొత్త గాడ్జెట్స్‌తో ముందుకొస్తున్నాయి. అమెరికాలో సాధారణ ముద్రణా పుస్తకాల కంటే ఈ-బుక్స్ విక్రయం బాగా పెరిగిందని, తొలిసారిగా తమ వెబ్‌సైట్‌లో ఈ తేడా కనిపించిందని ఆ దేశంలోని ప్రముఖ ప్రచురణా సంస్థ అమెజాన్ ప్రకటించింది. ఈ సంస్థ గడచిన మూడునెలల్లో 100 సాధారణ పుస్తకాలను విక్రయిస్తే, 143 ఈ-బుక్స్‌ను విక్రయించింది. ఒక్క అమెరికాలోనే 2009లో 30లక్షల ఈ-బుక్ రీడర్స్ అమ్ముడుపోయినట్లు, 2015కల్లా పుస్తకాలను ప్రచురించే వారి ఆదాయంలో 50శాతం ఈ-బుక్స్ నుంచే వస్తుందని ఒక అంచనా. దీనిబట్టి వీటి క్రేజ్ ఏ స్థాయిలో వుందో అర్థం చేసుకోవచ్చు. పదేళ్ళ క్రితం స్టీఫెన్‌కింగ్ అనే రచయిత ఒక పుస్తకాన్ని ఆన్‌లైన్లో ప్రచురించి సంచలనం సృష్టించాడు. అప్పట్లో అందరూ దానిని ఒక వింతగా చూసినా ఇప్పుడు ఈ బుక్స్ తయారీ బాగా పుంజుకుంది. ప్రస్తుతం ప్రముఖ పబ్లిషింగ్ సంస్థ అమెజాన్ అత్యధికసంఖ్యలో ఈ-బుక్స్‌ను అమ్ముతోంది. తన ప్రచురణల నుంచి వచ్చే ఆదాయంలో 8శాతం ఈ-బుక్స్ ద్వారానే పొందుతోంది. 2015కల్లా మొత్తం ఆదాయంలో 50శాతం వీటినుంచే వస్తుందని ఆ సంస్థ అంచనా వేస్తోంది. కిండిల్, ఐప్యాడ్ వంటి వాటిని డౌన్‌లోడ్ చేసుకున్నవారు మరిన్ని ఈబుక్స్‌ను కొని చదువుతున్నారట.



దీనివల్ల సంప్రదాయ కాగితపు పుస్తకాలకు కాలదోషం పడుతుందేమోనని పుస్తకప్రియులు భయపడుతున్నారు. అయితే ఈ ఈ-బుక్స్‌తో వున్న సమస్య ఏమిటంటే- ఇలాంటి పుస్తకాలను చదవాలంటే కిండిల్, ఐప్యాడ్ వంటి ఈ-బుక్ రీడర్ కావాలి. కంప్యూటర్‌లోనైతే రీడర్ సాఫ్ట్‌వేర్ కావాల్సిందే.

ఈ-బుక్ అంటే...

ఎలక్ట్రానిక్ బుక్ లేదా డిజిటల్ బుక్ అని అర్థం. వీటిని సులభంగా చదువుకునేందుకు వీలుగా కిండిల్ వంటి ఈ-బుక్ రీడర్లు కూడా వచ్చాయి. ఇవి పుస్తక ప్రియులకు సులువైన ప్రక్రియగా మార్చేశాయి. చేతిలో ఇమిడిపోవడంతోపాటు చదువుతూనే పాటలు వినగలగడం ఇందులో వున్న ఆకర్షణీయమైన అంశాలు. పుస్తకం పాడైపోతుందనే బాధలేదు. బరువు తక్కువ, వందలకొద్దీ పుస్తకాలను చిన్న పరికరంలో నిక్షిప్తం చేసుకోగల సౌలభ్యం. వెరసి ఇదొక హాట్ పరికరంగా మారింది. పాఠకుల అభిరుచి, సౌలభ్యంను దృష్టిలో పెట్టుకొని మరిన్ని ఫీచర్లను జోడిస్తున్నారు. ప్రస్తుతం వీటిలో అత్యంత ఆదరణ పొందింది మాత్రం అమెజాన్ వారి 'కిండిల్'.

'కిండిల్' అంటే ప్రేరణ కల్పించడం అని అర్థం. ఆన్‌లైన్ షాపింగ్ కంపెనీ 'అమెజాన్ డాట్‌కాం' రూపొందించిన వైర్‌లెస్ డిజిట్ ఈ-బుక్ రీడర్ ఇది. కిండిల్ సిరీస్‌లో ఇప్పటికే కిండిల్-1, కిండిల్-2, కిండిల్-ఈగి విడుదల అయ్యాయి. ఇవి మామూలు పుస్తకాల సైజ్‌లోనే లభ్యమవుతున్నాయి. కంప్యూటర్ అవసరం లేకుండానే డిజిటల్ పుస్తకాలు, మ్యాగజైన్లను ఇందులోకి డౌన్‌లోడ్ చేసుకుని చదువుకోవచ్చు. దీని స్క్రీన్ మిగతావాటిలా వెలుగును ప్రసరించదు. అందువల్ల కళ్ళపై ఒత్తిడి వుండదు. మామూలు పుస్తకం చదువుతున్న అనుభూతినే కలిగిస్తుంది. ఇందులోకి పుస్తకాలను ఎక్కించడం, తెరచి చూడడం, చదువుకోవడం సులువుగా వుంటుంది. ఇదో మాములు పుస్తకం అనే భావన కల్పించేందుకు తగినట్లుగా దీన్ని రూపకల్పన చేశారు. మామూలు పుస్తకాల్లో వుండని లక్షణాలు దీనిలో కొన్ని వున్నాయి. అక్షరాలను కావాల్సిన సైజులో పెంచుకోవచ్చు. ముఖ్యమైన వాక్యాలను ఒకచోట కాపీ చేసి పెట్టుకోవచ్చు. ఆంగ్ల పదాలకు అర్థాలను తెలుసుకొనేందుకు డిక్షనరీ సౌలభ్యం వుంది. ముఖ్యంగా ఈ 'కిండిల్'ను ఎటు పట్టుకుంటే అటు ఓపెన్ అవుతుంది. దీనిలో మూడున్నరవేల పుస్తకాల వరకు పడతాయని అమెజాన్ తన సైట్‌లో పేర్కొంది. నచ్చిన పుస్తకాలను చదువుకొంటూ. పాటలను వినే సౌలభ్యం కూడా వుంది. దీన్ని ఉపయోగించి పత్రికలు, బ్లాగ్‌లను సైతం చదువుకోవచ్చు. ప్రస్తుతం తెలుగు టెక్స్ట్ ఫైల్స్ చదువుకొనే సౌలభ్యం లేకపోయినా తెలుగు పిడిఎఫ్‌లను చదువుకోవచ్చు. ఇ-ఇంక్ స్క్రీన్ గల ఈ రీడర్ ఫొటోలను సహజమైన నాణ్యతతో చూపించగలుగుతుంది. అలాగే చదవడానికి చాలా సౌకర్యంగా వుంటుందని అమెజాన్ పేర్కొంది.

అయితే ఇందులో వాడిన టెక్నాలజీ లేటెస్ట్ అయినా బటన్స్ మాత్రం పురాతనకాలంనాటివిగా వున్నాయని వినియోగదారులు చెపుతున్నారు. పేజీ మార్చాల్సిన ప్రతిసారీ 'నెక్స్ట్ పేజ్' బటన్‌ను ప్రెస్ చేయాల్సి వస్తుంది. ఒక పుస్తకాన్ని చదవాలంటే వందలసార్లు ఈ బటన్ ప్రెస్ చేయాల్సి వస్తుంది. అంత ఒత్తిడిని ఇది తట్టుకుంటుందా? అని వినియోగదార్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

రకరకాల రీడర్లు

'కిండిల్'తో పాటు సోనీరీడర్, కూల్-ఇఆర్, ఎలోనెక్స్ ఇ-రీడర్, అడోబ్ ఈ-బుక్ రీడర్, మైక్రోసాఫ్ట్ రీడర్, యాపిల్ ఐప్యాడ్ పాటు దేశీయంగా తయారైన 'ఫై' వంటి రీడర్లు కూడా వున్నాయి.

ఫై

విదేశీ కంపెనీలతో దేశీయంగా కూడా కొన్ని సంస్థలు ఈ-బుక్ రీడర్స్‌ను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నాయి. వీటిలో 'ఇన్‌ఫీ బీమ్' ఒకటి. ఇంగ్లీష్‌తోపాటు 12 దేశీయ భాషల్లో ఆయా బుక్స్‌ను అందిస్తూ ఇటీవలనే ఈ 'ఫై' అనే ఈ-బుక్ రీడర్‌ను ఇన్‌ఫీ బీమ్ సంస్థ ఆవిష్కరించింది.

సోనీ రీడర్ టచ్

మెటల్‌తో స్లిమ్‌గా రూపొందించారు. ఇది సోనీ నుంచి వెలువడిన తొలి టచ్‌స్క్రీన్ ఇ-బుక్ రీడర్. పేజీలను తేలికగా ముందుకు, వెనకకు జరుపుకోవచ్చు. ఇమేజ్‌లను పెద్దవిగా చేసుకోవడానికి అవకాశం వుంది. చదువుతూనే ఎంపి3 పాటలు వినొచ్చు. పుస్తకాలను సెర్చ్ చేసుకునే సదుపాయం వుంది. అయితే ఇందులోకి పుస్తకాలను డౌన్‌లోడ్ చేసుకోవాలంటే మాత్రం కంప్యూటర్ వుండాల్సిందే.

కూల్-ఇఆర్

ఇది అనేక పుస్తకాల సమాహారం. అమెజాన్ కిండిల్, సోనీ రీడర్ కన్నా ఇది తక్కువ ధరలోనే లభిస్తుంది. ఇందులో కంట్రోల్ బటన్లు చాలా చిన్నవిగా వుంటాయి. పేజీలను పూర్తిగా తిప్పుకోలేకపోవడం దీనిలో వున్న లోపం. కీబోర్డ్



ప్రపంచంలో అతిపెద్ద ఈ-పేపర్

ప్రపంచంలోనే అతిపెద్ద ఫ్లెక్సిబుల్ ఈ-పేపర్‌ను ఎల్‌జి డిస్‌ప్లే కంపెనీ లిమిటెడ్ ఆవిష్కరించింది. దీని వెడల్పు 19అంగుళాలు (250x400mm). దాదాపు A3 సైజ్ న్యూస్‌పేపర్. దీనిలో వున్న విశేషమేమిటంటే ఈ ఈ-పేపర్‌ను మడత పెట్టవచ్చు, చాపలా చుట్టవచ్చు. ప్రస్తుతం మనకు 6అంగుళాల ఈ-బుక్స్ అందుబాటులో వున్నాయి. వీటితో పోల్చుకుంటే ఈ ఫ్లెక్సిబుల్ ఈ-పేపర్ పరిమాణంలో చాలా పెద్దది. అయినా 0.3మిల్లీమీటర్ల మందం, 130గ్రాముల బరువు మాత్రమే వుంటుంది. ఈ ఫ్లెక్సీ ఈ-పేపర్ తయారీలో ఎల్‌జి డిస్‌ప్లే మెటల్ ఫాయిల్ మీద గాజుకు బదులుగా థిన్ ఫిల్మ్ ట్రాన్సిస్టర్ (టిఎఫ్‌టి)ని ఉపయోగించింది. అందువల్లే దీన్ని ఎటుబడితే అటు మడతపెట్టవచ్చు.. అలాగే దీని తయారీలో గేట్ ఇన్ ప్యానల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించారు. అయితే మొదట 11.5 అంగుళాల ఫ్లెక్సిబుల్ ఈ-పేపర్‌ను, ఈ ఏడాదిచివరిలో A3 సైజ్ ఈ-పేపర్‌ను విడుదలచేయాలని ఆ సంస్థ భావిస్తోంది.

సహకారం లేకుండా పుస్తకాల్లోని పేజీలను, పదాలను సెర్చ్ చేయాలంటే కొంచెం ఇబ్బంది పడాల్సిందే. స్క్రీన్ నాణ్యత కూడా తక్కువ.

ఎలోనెక్స్ ఇ-రీడర్

ఇది స్టయిల్‌గా వుండడంతోపాటు స్క్రీన్ కూడా అందంగా, చదవడానికి సౌకర్యంగా వుంటుంది. షేక్స్‌స్పియర్, డికెన్స్, ఆస్టెన్ తదితర రచనలు వంద వరకూ ఇందులో ముందుగానే నిక్షిప్తం చేయబడి వుంటాయి. అయితే ఎక్కువ రిజల్యూషన్ కలిగిన చిత్రాలు అంత నాణ్యతగా కనిపించకపోవడం ఇందులోని లోపం. తక్కువ సమయంలో ఆన్ కావడం, ఎంపి3 పాటలను ఎక్కువ మొత్తంల్లో స్టోర్ చేసుకోగల సామర్థ్యం దీని అదనపు ఆకర్షణలు.

యాపిల్ ఐప్యాడ్

యాపిల్ సంస్థ ప్రస్తుతం కొత్తగా విడుదల చేసిన 'ఐప్యాడ్' సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో యావత్ ప్రపంచాన్నే అలరిస్తోంది. 'ఐపాడ్' తర్వాత అక్షరం మార్పుతో యాపిల్ సృష్టించిన 'ఐప్యాడ్'లో సంచలనాత్మక ఫీచర్లు అనేకం వున్నాయి. అయితే దీనిలో వున్న మరో విశిష్టతే ఏమిటంటే ఇది ఈ-రీడర్ కూడా. దీనిసాయంతో ఈ-బుక్స్‌ను చదువుకోవచ్చు. ఇది మినీ కంప్యూటర్‌లా పనిచేస్తుంది. వేలకొద్దీ అప్లికేషన్లను ఇందులో ఉపయోగించుకోవచ్చు. 3.5 అంగుళాల కలర్ టచ్‌స్క్రీన్ దీని ప్రత్యేకత. ఇ-బుక్‌లను బ్రౌజ్ చేసుకోవడంతోపాటు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఎంపి3, వీడియో సౌకర్యాలు కూడా ఇందులో వున్నాయి. అయితే స్క్రీన్ చిన్నగా వుండడం ఇందులో ప్రధాన లోపం.

ఇప్పటికే పలు వార్తాపత్రికలు, మ్యాగజైన్లు ఆన్‌లైన్‌లోకి వచ్చేశాయి. కేవలం ఇంటర్నెట్ ఎడిషన్‌కే పరిమితమవుతున్నవీ వున్నాయి. ఈ-బుక్స్‌తోపాటు దినపత్రికలు కూడా ఈ-పత్రికలుగా మారుతున్నాయి. దినపత్రికలను ఈ పేపర్‌గా మార్చే క్రమంలో ఎల్‌జి సంస్థ ప్రపంచంలోనే అతిపెద్ద ఫ్లెక్సిబుల్ ఈ-పేపర్‌ను ఆవిష్కరించింది. ఎ3 సైజులో వుండే ఈ ఈ-పేపర్‌ను మామూలు పేపర్‌లా ఎటునుండి ఎటైనా మడతలు పెట్టవచ్చు. ఈ ప్రయోగం విజయవంతం అయితే ఈ-బుక్ మాదిరిగానే ఈ-పేపర్‌కూ డిమాండ్ పెరిగే అవకాశం వుందని ఎల్‌జి సంస్థ భావిస్తోంది.

యువతరంలో పెరుగుతున్న ఆసక్తి

మూడు నాలుగు గంటలపాటు చదివే అవసరం, ఆసక్తి వుండి, పుస్తకాలన్నీ అందుబాటులో వుంటే ఈ-బుక్స్ రీడర్స్ అవసరం వుండదు. అలాకాక పుస్తకాలొకచోట మనమొకచోట వుండి, గంటో అరగంటో చదువుకోవాల్సిన సందర్భాల్లో వీటి అవసరం తప్పనిసరి. అంతేకాకుండా కాలేజీలకు స్టడీమెటీరియల్ మోసుకెళ్ళే పనిలేకుండా ఒక ఈ-బుక్ రీడర్ వుంటే చాలు అంటున్నారు విద్యార్థులు. కంప్యూటర్‌లో మాదిరిగా సమాచారాన్ని సెర్చ్ చేయడం, నచ్చిన కోట్స్‌ను హైలైట్ చేసుకోవచ్చు. ముఖ్యంగా ప్రతిసారీ బుక్‌స్టోర్‌కెళ్ళి కొనుగోలు చేయాల్సిన అవసరం వుండదు. మనం ఎక్కడ వుంటే అక్కడినుండే కావాల్సిన పుస్తకాలను డౌన్లోడ్ చేసుకోవచ్చు. పైగా ఖర్చు తక్కువ కావడం, విద్యార్థులకు అనువుగా వుండడంతో యువతరం వీటిపట్ల ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ



ఉచితంగా...

ఈ-బుక్స్‌ను ఉచితంగా డౌన్లోడ్ చేసుకునే అవకాశమున్న కొన్ని సైట్ల అడ్రసులు :

http://www.gutenberg.org/wiki/Main_Page
http://www.scribd.com/
http://www.freebookspot.in/
http://4ebooks.org/
http://free-ebook-download-links.blogspot.com/
http://www.getfreeebooks.com/
http://freecomputerbooks.com/
http://www.freetechbooks.com/
http://knowfree.net/
http://www.onlinefreeebooks.net/
http://www.slideshare.net/
http://www.pdf-search-engine.com/
http://drebooks.blogspot.com/
http://www.ebooks-space.com/
http://www.e-booksdirectory.com/
http://www.ebooksdownloadfree.com/
http://www.ufindbook.com/
http://books-pdf.blogspot.com/
http://www.ebookshare.net/
http://www.martview.com/list_book.php

ఈ-బుక్స్ రీడర్స్ వాడడం సరదాగా వుంటుందే తప్ప మామూలు పుస్తకం చదివిన ఫీలింగ్ వుండదనే అభిప్రాయం కూడా లేకపోలేదు.

ఉపయోగాలు

☞ ఈ-బుక్స్ వల్ల కాగితం వినియోగం తగ్గుతుంది.

☞ ఈ-బుక్స్ మామూలు పుస్తకం సైజులోనే వుండడంతోపాటు వేలకొద్దీ పుస్తకాలను దీనిలో నిక్షిప్తం చేసుకోగలడం.

☞ మామూలు పుస్తకాల ప్రచురణ వ్యయంతో పోల్చితే దీని వ్యయం బాగా తక్కువ. కాబట్టి అవసరాన్ని బట్టి ప్రింట్స్ కూడా తీసుకోవచ్చు.

☞ ఈ-బుక్స్ సేకరణకు పట్టే స్థలం చాలా తక్కువ. వీటిని మరోచోటుకు పంపాలన్నా సులభంగా చేయవచ్చు.

☞ ఎక్కువ ఫీచర్స్ వున్న ఈ-బుక్స్‌లో తక్కువ కాంతిలో లేదా పూర్తి చీకటిలోనైనా చదువుకోవచ్చు.

☞ ముఖ్యంగా విద్యార్థులకు ఇది ఉపయోగకరం. ప్రింటెడ్ మెటీరియల్‌ను పేపర్ల రూపంలో అందించడం కన్నా ఈ-బుక్స్ ఫార్మెట్‌లో ఇవ్వడం



సులభంగా వుండడంతో పాటు ఖర్చు కూడా తక్కువ.

☞ రచయితలకు ఇది ఉపయోగకరంగా వుంటుంది. తక్కువ ఖర్చుతో తమ రచనలను ఈ-బుక్‌లుగా మార్చుకోవచ్చు.

☞ ఉచితంగాను, తక్కువ మొత్తంతోనూ ఇంటర్నెట్‌లో ఎంతో సాహిత్యం లభ్యమవుతోంది. వీటిలో అరుదైన పుస్తకాలు సైతం అందుబాటులో వుంటున్నాయి.

సమస్యలు

➡ రిజల్యూషన్ సమస్యలతో కంటికి ఇబ్బంది కలిగే అవకాశం వుంది.

➡ ఈ-బుక్స్‌ను చదవాలంటే తగు సాఫ్ట్‌వేర్, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తప్పనిసరి. కంప్యూటర్ వున్నప్పటికీ వీటిని చదివేందుకు సంబంధిత సాఫ్ట్‌వేర్స్ కావాల్సిందే.

➡ ఈ రీడర్స్‌కు పవర్ లేదా బ్యాటరీ సదుపాయం తప్పనిసరి.

➡ ఇవి కరప్ట్ అయ్యే అవకాశాలు వున్నాయి.

➡ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లలో ఏది సరిగా లేకున్నా ఈ-బుక్స్ ఓపెన్ కావు.

➡ ఈ-బుక్ రీడర్‌ను పోగొట్టుకుంటే అందులో నిక్షిప్తం చేసుకున్న పుస్తకాలన్నీ పోయినట్లే. మళ్ళీ అన్ని పుస్తకాలనూ సమకూర్చుకోవాలి.

➡ అన్ని రీడర్స్‌లోనూ అన్ని ఫార్మెట్‌లలోని ఇ-బుక్స్ ఓపెన్ కావు.

➡ ప్రస్తుతం వున్న టెక్నాలజీ మారితే ఈ ఈ-బుక్స్ అన్నింటిలోని టెక్నాలజీని అప్‌గ్రేడ్ చేసుకోవాలి. లేదా పక్కనపడేయడమే.

సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా ఉదయాన్నే పొగలు కక్కే కాఫీ తాగుతూ.... వార్తాపత్రిక చదువుతుంటే కలిగే అనుభూతి... కంప్యూటర్‌పై కూర్చొని ఈ-పేపర్ చదివితేనో, లేదా ఈ-రీడర్‌లోనో, ఫ్లెక్సీ ఈ-పేపర్‌లోనో వార్తలు చదివితేనో కలుగుతుందా? ఖచ్చితంగా ఆ రకమైన అనుభూతి వుండదనేది పుస్తకప్రియుల వాదన. అంతేకాదు ఇంటర్నెట్‌లో పత్రికలు, టీవీల లైవ్ షోలు ఎన్ని వచ్చినా పత్రికలకు వున్న ప్రాధాన్యం తగ్గిందా? అని వారు ప్రశ్నిస్తున్నారు. అదొక సాంకేతిక అవసరం మాత్రమే. దాన్ని అంతవరకే చూడాలి. ఒక్కో సందర్భంలో ఒక్కోటి ఉపయోగకరంగా వుంటుంది. ఇదీ అంతే. దేని ప్రాధాన్యత దానిదే. ఎన్ని ఈ-రీడర్లు వచ్చినా పుస్తకానికున్న ప్రాముఖ్యం తగ్గదు. అనుభవించి అనుభూతించే ప్రేరణ పుస్తకం. మనిషి మృత్యువు వుంది కాని.. పుస్తకానికి చావులేదు. ఏదిఏమైనా పుస్తకం ఎవర్‌గ్రీన్. ★

కథ

స్వర్ణయుద్ధం

మరాఠీ మూలం : అన్నా భావు సాఠె

తెలుగు :డా॥దేవరాజు మహారాజు

చుట్టుపక్కల గ్రామాలన్నింటిలోకి ధనవంతుడయిన ఆసామి చనిపోయాడని తెలియగానే భీముడు ఎగిరి గంతేశాడు. అతణ్ణి పూడ్చి పెట్టడం కూడా జరిగిపోయిందని తెలియగానే మహదానందపడ్డాడు. చింతచెట్టు కింద కూచుని ఆడుకుంటున్న తన కూతురు భాను... లోపల వంట చేస్తున్న భార్యను ప్రేమగా చూసుకున్నాడు. పేరుకు తగ్గట్టుగానే భీముడిది భారీ శరీరం. చూసే వాళ్ళకు మల్ల యోధుడిలా కనిపిస్తాడు. దేనికీ భయపడడు. భీముడిది వార్నా నది ఒడ్డున ఉన్న పల్లెల్లో ఓ చిన్న పల్లె. స్వంత ఊళ్లో జరుగుబాటు లేక బొంబాయి వెళ్ళాడు. అక్కడ అతని బలం, శరీర సౌష్టవం చూసి ఎవరూ పని ఇవ్వలేదు. విసిగిపోయి నగరపు పొలిమేరల్లో ఉన్న మరో చిన్న గ్రామానికి వెళ్ళాడు. అక్కడ క్వారీ వర్కర్‌గా రాళ్ళు కొట్టేపనికి కుదిరాడు. బొంబాయిలో డబ్బు సంపాయించి భార్యకు బంగారు గొలుసు చేయించాలన్న వాడి ఆలోచన బూడిదలో పోసిన పన్నీరే అయ్యింది. విధిలేక పొలిమేరల్లో ఉన్న చిన్నగ్రామంలో స్థిరపడ్డాడు. రాళ్ళు కొట్టగా వచ్చిన డబ్బుతో సంసారాన్ని బొటాబొటిగా లాక్కొస్తున్నాడు. అతని కండబలానికి రాళ్ళూ గుట్టలు దాసోహమన్నాయి. అతని సుత్తి దెబ్బకు రాళ్ళు పప్పు పప్పుయ్యాయి. పని చూయించిన క్వారీ కాంట్రాక్టరు మనసు ప్రసన్నమైంది. భీముడికి సంతోషంగా కాలం గడిచింది. అయిదు నెలలు గడిచాయో లేదో క్వారీ మూతబడింది. భీముడికి పనిలేకుండా పోయింది.

ఓరోజు భీముడు నది ఒడ్డున స్నానం చేసి ఇంటికి తిరిగి వస్తున్నాడు. దారిలో కుప్పలు తెప్పలుగా బూడిద కనిపించింది. పరీక్షగా చూస్తే అందులో అక్కడక్కడ ఎముకలు కనిపించాయి. అది శవాన్ని కాల్చేసిన బూడిద అని గ్రహించడానికి భీముడికి ఎంతో సమయం పట్టలేదు. అతడు భయపడలేదు. కానీ బీదతనపు క్రూరత్వాన్నే భరించలేక పోతున్నాడు. అనుకోకుండా బూడిద కుప్పలో ఏదో మెరుస్తూ కనిపించింది. భీముడు దగ్గరకు వెళ్ళి చూశాడు. అదొక బంగారు ఉంగరం. మరో ఆలోచన లేకుండా వెంటనే అందుకున్నాడు. అది సుమారు పన్నెండు గ్రాములుంటుంది. ఆ విధంగా శ్మశానపు బూడిదలో దొరికిన బంగారు ఉంగరం భీముడి జీవితంలో కొత్త ద్వారాలు తెరిచింది. జీవనోపాధి చూపించింది. మరునాటి నుండి భీముడు శ్మశానంలో తిరుగుతూ బంగారం కోసం వెతకడం ప్రారంభించాడు. సిమెట్రీలో సమాధులు తవ్వడం ప్రారంభించాడు. బూడిదంతా కెలకటం బంగారు ముక్కలు ఏమైనా కనబడితే ఏరుకోవడం చేస్తున్నాడు. ఓరోజు చెవిపోగు, ఓరోజు ముక్కుపుడక, వడ్డాణపు తునక లేదా హారపుముక్క ఏదో ఒకటి దొరుకుతూ ఉండేది. ఒక్కోసారి ఏదీ దొరక్క ఉట్టిచేతులతో ఇంటి ముఖం పట్టాల్సి వచ్చేది. శవంతో పాటు వదిలేసిన బంగారు ఆభరణాలు వెండినగలు చితిమండినపుడు కరిగిపోయి బూడిదలో చిన్న చిన్న ముద్దలుగా బిళ్ళలుగా మిగులుతూ ఉండేవి.

భీముడు అవి జాగ్రత్తగా ఏరుకుని తెచ్చుకునే వాడు. ఒక్కోసారి బంగారం కరిగి విరిగిన ఎముకల్లోకి జారేది. అలాంటప్పుడు భీముడు నిర్దాక్షిణ్యంగా ఎముకలు విరిచి కపాలాలు పగుల గొట్టి బంగారం చేజిక్కించుకునే వాడు. విలువైన లోహంకదా! ఏపనైనా చేయించేది!! ఎప్పటికప్పుడు దొరికిన బంగారం బొంబాయి దగ్గర కల్లాకు వెళ్ళి అమ్మి డబ్బులు తెచ్చుకునేవాడు. ఇంటికి కావాల్సిన సామానుతోపాటు తన కూతురు అడిగే పూసలు, హారాలు, రిబ్బన్లు, పిన్నులు కూడా తెచ్చేవాడు. భీముడు జీవితం ఓమోస్తరుగా దొర్లిపోతోంది.

ఆరోజుల్లో రోజుకో వింత వార్త ప్రజల్ని భయపెట్టేది. సమాధి చేసిన శవాలు పైకి లేచాయని ఒకానొక ధనవంతుడి కోడలి శవం శ్మశానం నుండి కదలిపోయి కాలువ ఒడ్డున పడిఉందని దయ్యాలు తిరుగుతున్నాయని.. పిశాచాలు వ్యాపించాయని.. ఎన్నో ఎన్నో. సాయంత్రం కాగానే జనం ప్రాణాలు అరచేతిలో పట్టుకుని ఇళ్ళలో దూరుతున్నారు. పోలీస్‌ఎలర్ట్ అయ్యింది. కాని శవాల్ని ఎవరు మాత్రం కాపలా కాయగలరు? రాతంత్రా సమాధులు చూస్తూ ఎవరు కాచుకోగలరు? సూర్యాస్తమయం అయ్యింది. చీకటి చిక్కనవుతూ ఉంది. భార్య వడ్డిస్తుండగా భీముడు సుష్టుగా భోం చేశాడు. తర్వాత ఎక్కడికి వెళతాడో ఆమెకు బాగా తెలుసు. రోజులు బాగా గడుస్తున్నా చేస్తున్న పనిమీద ఆమెకు సదభిప్రాయం లేదు. ఎన్నోసార్లు. చెప్పిచూసింది కూడా. మళ్ళీ ఈ రోజు ఆ ప్రసక్తే తెచ్చింది. "ఈపని మానెయ్యకూడదా? మరేదైనా పని చేసుకుని బతికితే గౌరవంగా ఉంటుందయ్యా! ఉళ్ళోవాళ్ళంతా మన గురించి అప్పుడే చెడ్డగా మాట్లాడకుంటున్నారయ్యా" అంది. భీముడు ఉన్న పళాన కోపంతో ఎగరిపడ్డాడు.

"నోర్ముమ్. ఎక్కువగా మాట్లాడితే పళ్ళు రాలగొడతా ఎమనుకున్నావో! ఎవడే ముద్ద పెట్టేవాడు? ఎవడే తిండి పెట్టేవాడు? ఎవడో ఏదో మాట్లాడుతున్నాడని నాపని మానుకోవాలా? అదేం లేదు. నాఇష్టం వచ్చినట్లు నేను చేస్తాను."

"అది కాదయ్యా! నువ్వు మరో విధంగా అనుకోవద్దు. మనమూ మనుషులమే. దయ్యాలు శవాల్ని పీక్కుతిన్నట్లుగా ఇదేం పనయ్యా మన ఖర్మకు? నువ్వు ప్రయత్నిస్తే నీకు మరేదైనా మంచి పని దొరుకుతుందని అంటున్నాను అంతే! నువ్వు ఈ పని చేస్తుంటే నాకు చచ్చేంత భయంగా ఉంది" అంది భార్య.

"పిచ్చిమొహందానా! ఎవరే నీకు చెప్పిందీ? శ్మశానాల్లో దయ్యాలు తిరుగుతాయనీ? ఇదిగో ఈ బొంబాయి ఉందే ఇదొక దయ్యాల పుట్ట. బతికే దయ్యాలు ఇళ్ళలో ఉంటాయి. చచ్చినవి సమాధుల్లో అంతే! పిశాచి జనమంతా ఈ మహానగరంలోనే ఉంది. అడవిలో ఎందుకుంటాయే?" అని వంకర నవ్వులు నవ్వాడు భీముడు. అమె మరి మట్లాడలేదు.

భీముడు కోపంగా ఇట్లోంచి బయటపడ్డాడు. బయటపడి చుట్టూ పరిశీలించాడు. అంతా ప్రశాంతంగా ఉందని గ్రహించాడు. తల మీద ఒక గుడ్డ పీలిక వేసుకున్నాడు. దాని మీద గోనె సంచి ముసుగు పెట్టాడు. చంకలో ఇనుప గునపం దాచి పెట్టకుని ఫెద్ద పెద్ద అడుగులు వేస్తూ పక్క ఊరికి ప్రయాణమయ్యాడు. అమావాస్య నాటి కటిక చీకటి. ఎక్కడా ఏమీ కనిపించడంలేదు. అయినా భీముడు అలవాటయిన దారిలో సాఫీగా నడిచి పొయ్యాడు. తిండి బట్ట ఎలాగూ బాగానే నడుస్తోంది. కాస్త డబ్బులున్నప్పుడు ఈసారైనా భార్యకు కూతురుకు నగలు చేయించాలని అనుకున్నాడు. చీకటి, నిశ్శబ్దం కలిసి వాతావరణాన్ని భయంకరంగా చేశాయి. దూరంగా తోడేళ్ళ అరుపులు చల్లగాలికి బయట తిరుగుతున్న పాము. అరుస్తున్న గుడ్లగూబలతో చీకటి మరింత ప్రమాదకరంగా అయ్యింది. భీముడు చేరుకోవాల్సిన ఊరు చేరుకున్నాడు. ఊరు నిద్రపోతోంది. ఎక్కడో ఎవరో దగ్గడం తప్పించి భీముడికి ఆటంకాలేవీ లేవు. అంతా సద్దుమణిగే ఉంది. సంతృప్తి కలిగే దాకా పరిశీలించి భీముడు ఊరిబయట సిమెట్రీలో ప్రవేశించాడు. నిన్న పూడ్చేసిన కొత్త సమాధిని అన్వేషించడం ప్రారంభించాడు. చీకట్లో కనిపించక ఇటు నుండి అటు అటు నుండి ఇటూ గెంతుతూ మట్టి కండల్ని పగల గొట్టాడు. వెదురు కర్రల్ని విరగ్గొట్టాడు. ప్రతి సమాధి దగ్గర అగ్గిపుల్ల వెలిగించి చూస్తూ జాగ్రత్తగా పరిశీలిస్తున్నాడు. కొత్తగా పాతి పెట్టిన ధనవంతుడి శవం కోసం ఆ గాలింపు!! కొంతసేపటి తర్వాత చల్లగాలి వీచింది. ఆకాశంలో మెరుపులు కనిపించాయి. ఉరుములు వినిపించాయి. వర్షం కురుస్తుందేమోనని అనిపించింది. భీముడు భయపడ్డాడు. వర్షం పడితే కొత్తగా శవాన్ని సమాధి చేసిన చోటు గుర్తుపట్టడానికి వీలుకాదు. తను వచ్చిన పని కాదు.

చివరకు భీముడు కొత్త సమాధిని కనుక్కోగలిగాడు. అయితే ఆ మరుక్షణమే గుండెలదిరి నోరు తెరిచాడు. ఊపిరి తీయటం మరిచి నిల బడ్డాడు.

దగ్గర్లో ఎవరో పళ్ళు కొరుకుతున్న చప్పుడు వినిపించింది. చీకట్లో ఏ ఆకారమూ స్పష్టంగా లేదు. కాని నేలమీద ఎవరో పాకుతున్న చప్పుడు గోళ్ళతో రుక్కుతున్న చప్పుడూ వినిపించింది. భీముడికి అలాంటి పరిస్థితి ఎప్పుడూ లేనిది ఈసారి ఎందుకో భయం వేసింది. దయ్యాలో పిశాచాలో అయి ఉంటాయా? ఎటూ తేల్చుకోలేక కదలకుండా నిలబడ్డాడు. కొద్ది సేపటికి ఎవరో వెనక నుండి తంతున్నట్టు అనిపించింది. దాంతో ప్రైప్రాణాలు పైనే పొయ్యాయి. భయంతో గుండె ఆగినంత పనయ్యింది. ఆరోజు అన్నీ విచిత్రాలే జరుగుతున్నాయేమోనని అనిపించిది. ధైర్యం తెచ్చుకుని నిశితంగా చూసేసరికి అప్పటిదాకా భయపడ్డందుకు తనమీద తనకే జాలి కలిగింది. నేలమీద ఉన్నది తోడేళ్ళ గుంపు. శవం కోసం అవి ఆకొత్త సమాధి దగ్గర గుమిగూడాయి. సమాధి చుట్టూ పాతిన రాళ్ళను తాకకుండా పక్కనుండి నేరుగా శవం దాకా సొరంగం లాంటిది తవ్వాలని ప్రయత్నిస్తున్నాయి. మాంసం వాసన పసిగట్టి అవి అక్కడ చేరనైతే చేరాయి గాని ఒక దాన్ని కాదని మరోటి ముందుకు దూకుతుండడంతో పోట్లాట మొదలైంది. ముక్కులు భూమి మీద పెట్టి వాసన చూస్తూ తవ్వడంలో నిమగ్నమై ఉన్నాయవి. భీముడుకి పిచ్చికోపం వచ్చింది. ఒక్కసారి ఎగిరి గంతేసి సమాధి మీద రాళ్ళ మధ్య నిలబడ్డాడు. పెద్దపెద్ద రాళ్ళుతీసి తోడేళ్ళ మీదకి విసిరేయడం ప్రారంభించాడు. ఊహించని ఈ పరిణామానికి అవి బెంబేలుపడి దూరంగా పారిపోయాయి.

భీముడికి పరిస్థితి అనుకూలంగా మారింది. తోడేళ్ళ కంటే ముందే శవాన్ని తనే బయటకి తీయాలనుకున్నాడు. త్వరత్వరగా తవ్వడం ప్రారంభించాడు. తోడేళ్ళు కూడా చాలా తెలివిగలవి. భీముడు పనిలో నిమగ్నమై ఉన్నప్పుడు అకస్మాత్తుగా వచ్చి మీద పడ్డాయి. పైన కప్పుకున్న గోనెసంచి ముసుగు లాగేశాయి. భీముడు అదిలించాడు. అవి దూరం వెళ్ళినట్టే వెళ్ళి మళ్ళీ వేగంగా వచ్చి వెనకనుండి కుమ్మాయి. ముసుగు చించేశాయి. చిరిగిన గోనెసంచి ముక్కలు పదునైన వాటి పళ్ళకు వేలాడాయి. భీముడికి చిర్రెత్తుకొచ్చింది. చేతిలో ఉన్న గునపం గురి చూసి విసిరాడు. ఓ తోడేలు దెబ్బకు చచ్చింది. ప్రమాదమేదో జరిగిపోయిందని మిగిలినవన్నీ పారిపోయాయి. చచ్చిన జంతువును ఓ పక్కకు లాగి భీముడు మళ్ళీ తన పనిలో నిమగ్నమయ్యాడు. కాసేపట్లో పని పూర్తవుతుందనగా మరిన్ని తోడేళ్ళు ఎక్కువ సంఖ్యలో అన్ని వైపుల నుండి వచ్చి మీద పడ్డాయి. ఈసారి వాడికి నిజంగానే శక్తి ఉపయోగించాల్సి వచ్చింది. రాళ్ళతో గునపంతో హోరాహోరీగా పోట్లాడ వలసి వచ్చింది. ఒక్కో గుద్దుకు ఒక్కో తోడేలు కింద పడుతోంది. కాని మిగతావి మీదపడి రక్కుతున్నాయి. మాంసం లాగేట్లున్నాయి. తమలో ఒక తోడేలు చావడాన్ని అవి భరించలేక పోతున్నాయి. తమకు తాము రక్షించుకోవడానికి కట్టగట్టుకుని వచ్చి ఐకమత్యంగా పోరాడుతున్నాయి.

భారతంలో కుంతీపుత్రుడు భీముడు పేరు పెట్టుకున్నందుకు ఈ భీముడు కూడా బలశాలిగానే ఉన్నాడు. అలాగే ఊరి బయట సమాధుల మధ్య జరుగుతున్న ఈ తోడేళ్ళ యుద్ధంలో శాయశక్తులా ఒంటరి వీరుడిగా పోరాడుతున్నాడు. కేవలం ఆకలి కోసమే మనిషి జంతువుతో నిర్దాక్షిణ్యంగా పోరాడిన ఈ యుద్ధం గూర్చి ఈ దేశపు చరిత్రలో ఎక్కడా నమోదు కాలేదు. మనిషి బంగారం కోసం జంతువు ఆహారం కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ఆ శ్మశాన యుద్ధం చివరకు ఎలాగో ముగిసింది. తోడేళ్ళు దెబ్బలు తిని పారిపోయాయి. కానీ భీముడికి వంటినిండా గాయాలయ్యాయి. కను చూపుమేరలో ఉన్న గ్రామం కూడా గాఢ నిద్రలో ఉన్నట్లుంది. చాలాసేపటికి మామూలు పరిస్థితి నెలకొంది. తోడేళ్ళు మళ్లీ రాలేదు. భీముడికి కొంత సమయం దొరికింది. తవ్వడం మళ్ళీ కొనసాగించాడు. వదులుగా పొడిపొడిగా ఉన్న మట్టి తవ్వి పోశాడు. శవం దాదాపు బయటకి కనిపిస్తోంది. ఇంకొంచెం మట్టి తీస్తే సరిపోతుంది. మధ్య మధ్యలో అలసిపోయిన భీముడు నుదుటి మీద చెమటను తుడిపేసుకున్నాడు. అప్పటికే పూర్తిగా అలసిపోయిన భీముడు కాసేపు ఊపిరి పీల్చుకుందామనుకున్నాడు. కాని మరో తోడేళ్ళ గుంపు మరో మారు మీదపడింది. శక్తినంతా కూడ దీసుకున్న భీముడు మళ్ళీ పోట్లాడాడు. తోడేళ్ళను బెదిరించి పంపాడు. భీముడు అతికష్టం మీద శవాన్ని బయటకి లాగాడు. అగ్గిపుల్ల గీసి శవాన్ని పరీక్షగా చూశాడు. అతను బతికుండగా అతని పేరు వినడం తప్ప ఎప్పుడూ అతని ముఖమైనా చూడలేదు. ఇప్పుడు నిస్సహాయంగా తన చేత చిక్కాడు. ఈ ధనికుడి శవం పూడ్చిపెట్టారన్న వార్త తెలిసినప్పుడు ఎంత సంతోషించాడో ఆ సంతోషాన్ని నిజం చేసుకోవడానికి తను ఎంత సంఘర్షించాడో ఊహించుకుంటే ఎంతో గొప్పగా ఉంది. కాని సమయం లేదు. వీలైనంత త్వరగా పని ముగించుకుని బయట పడాలి. బిర్ర బిగుసుకు పోయిన శవాన్ని పైనుండి కిందకి వెతికాడు. కల నిజమైందన్న ఆనందంలో వెతికాడు. శవం చేతి వేళ్ళలో ఓచేతికి బంగారు ఉంగరం కనిపించింది. అది తీసి జేబులో వేసుకున్నాడు. చెవులకున్న బంగారు ఉంగరం తెంపుకున్నాడు. శవం నోట్లో కూడా బంగారం దొరకొచ్చునని ఊహించాడు. వేళ్ళతో శవం నోరు తెరవడానికి ప్రయత్నించాడు. శవం దవడలు బిర్ర బిగుసుకుపోయి ఉండడం వల్ల పళ్ళు గట్టిగా మూసుకుని ఉన్నాయ. ఇనుపగునపంతో సందు చేసి శవం దవడల మధ్య గుచ్చాడు. శవం నోరు తెరుచుకుంది. నోట్లోకి తన వేళ్ళు పోనిచ్చాడు. సరిగ్గా ఆసమయానికే అడవిలో తోడేళ్ళు బిగ్గరగా అరిచాయి. ఆ అరుపులకు ఊళ్ళోని కుక్కలు మేల్కొని అరవడం మొదలు పెట్టాయి. దాంతో ఊళ్ళో మనుషులు లేచారు. శవం నోట్లో మరో బంగారపు ఉంగరం దొరికింది. తీసి జేబులో వేసుకున్నాడు. మరోసారి నోరంతా కలయబెట్టి చూడడానికి భీముడు మళ్ళీ తన ఎడమ చేతి వేళ్ళు దూర్చాడు. కానీ ఏమీ తగలలేదు. ఊళ్ళోని జనం కొంతమంది లేచి ఊరి బయటి దాకా వచ్చారు. సిమెట్రీలోని తోడేళ్ళను బెదరగొట్టడానికి మరికొంత మందిని కేకేసి లేపుతున్నారు. అది విన్న భీముడికి వెన్నులో వణుకు ప్రారంభమైంది.

అన్నా భావు సాఠె (1920-69) ప్రఖ్యాత మరాఠీ దళిత రచయిత. అభ్యుదయ సాహిత్య సాంస్కృతిక కళారంగాలలో ఒక నిబద్ధతతో పని చేసిన కార్యకర్త. గొప్ప గాయకుడు. పీడితులలో కెల్లా అడుగున ఉన్న 'మాంగ్' జాతి బిడ్డ. దేశభక్తి పెంపొందించడానికి భూస్వామ్య వ్యవస్థను వ్యతిరేకించడానికి 'తమాషా' అనే కళా ప్రక్రియను పునరుద్ధరించాడు.

ఏంచేయాలో పాలు పోలేదు. ఆ భయంతో తన చేతి వేళ్ళు బయటికి తీసుకోకుండా శవం నోట్లోంచి ఇనుపగునపం బయటికి లాగాడు. అంతే వేళ్ళు పళ్ళ కింద నలిగిపోయాయి. ఇనుప యంత్రం పళ్ళలో చేయి ఇరుక్కు పోయినట్లయ్యింది. విపరీతమైన బాధ! కానీ అరిచే పరిస్థితి లేదు. శరీరమంతా నరాలు పీక్కు పోయాయి. లాంతర్లు వేసుకుని గ్రామస్తులు సిమెంట్రీ వైపు వస్తున్నారు. వస్తే ఇంకేముంది? వాళ్ళు ఇన్ని రోజులు దయ్యం పిశాచం అని భయపడుతున్నది తన వల్లనే అని తెలుసు కుంటారు. మీదపడి చచ్చేదాకా చితక బాదుతారు. ఇంకా బతికుంటే పోలీసులకు అప్పగిస్తారు. జరగబోయేది. ఉహించుకోగానే బలశాలి భీముడి జవసత్వాలు పూర్తిగా చచ్చిపోయాయి. మరోవైపు శవంపై పిచ్చికోపం వచ్చింది. గునపంతో పుర్రెపై ఒక్కపోటు పొడిచాడు. దాంతో వశం దవడ ఎముకలు బిరుసెక్కి భీముడి వేళ్ళను కత్తిరించాయి. బాధ భరించలేక అసహాయంతో, భయంతో, కోపంతో భీముడు తల్లడిల్లిపోయాడు. తనను పిశాచంలా పట్టుకున్న శవాన్ని తిట్టుకుంటూ శపించుకుంటూ గునపంతో దాని కుళ్ళబొడిచాడు. అప్పటికే జనం సిమెట్రీ దారిదాపులకు చేరుకుంటున్నారు. భీముడు మళ్ళీ గునపం శవం నోట్లో దూర్చాడు. దాని నోరు తెరచుకుంది. చచ్చుపడినట్టు పడి ఉన్న తన రెండు వేళ్ళను నిదానంగా బయటికి లాక్కున్నాడు. అవి పూర్తిగా తెగి నుగ్గునుగ్గయ్యాయి. చర్మంతో వేళ్లాడు తున్నాయి. వంటి నిండా గాయలు... ఆపై తెగిన చేతివేళ్ళు... కారుతున్న రక్తం... విపరీతమైన బాధ... భీముడి పరిస్థితి ఏక్షణంలోనైనా కుప్పగూలి పోయేట్లుగా ఉంది. కానీ ఒక్కక్షణం కూడా ఆలస్యం చేసేట్లు లేదు. తెగిన వేళ్ళు అరచేతిలో పెట్టుకుని చీకట్లోకి జారుకున్నాడు. భీముడు ఎలాగో ఇల్లు చేరనైనే చేరాడు కాని అతని పరిస్థితి చూసి భార్య లబోదిబో మంది. కూతురు కుళ్ళి కుళ్ళి ఏడ్చింది. భీముడికి ఎప్పుడూ రానంత జ్వరం వచ్చింది. వాడు ప్రాణాలతో బతికి బయట పడాలంటే వెంటనే ఆరెండు వేళ్ల నరికి వేయాలని సర్జన్ నిర్ణయించాడు. వేళ్ళు తీయించకున్న భీముడు ఇల్లు చేరిన మరునాడే క్వారీ పని మళ్ళీ మొదలవుతోందని తెలిసింది. ఉక్కు పిడికిళ్ళతో కొండల్ని లొంగదీసుకోగల భీముడు నిస్సహాయంగా చిన్న పిల్లాడిలా ఏడ్చాడు.

★

అనుభవాల కలబోతలు

బుచ్చిబాబు కథలు రెండవ సంపుటం, వెల: 250/-, పేజీలు: 560, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.



స్వానుభవాల నుంచి జారిపడ్డ కథనాలు... అనుభవాన్ని రంగరించిన రచనలు... నిగూఢమైన విశ్లేషణ... అడుగడుగునా ద్యోతకమయ్యే వాస్తవికత... సగటు మనిషి అంతరంగ మాలిక... నిత్యజీవితంలో కనిపించే ఆశావాదం, స్వార్థం... ప్రకృతిపట్ల అంతులేని అనురక్తి... ఒప్పుకోదగ్గ భావోద్వేగాలు... వెరసి బుచ్చిబాబు కథలు. సమాజంపట్ల ఆయనకున్న సూక్ష్మ అధ్యయనం, అవలోకనం, అవగాహనలకు నిదర్శనాలీ కథలు. నేటికీ వర్తించే వాస్తవిక అంతర్ముఖాలీ కథలు. దేశాన్ని చుట్టొచ్చిన అనుభవం, మనుషుల మనస్తత్వాలను సరిగ్గా అంచనా వేయగల సామర్థ్యం బుచ్చిబాబు సొంతం. అదే ఆయన ముడి వస్తువు కూడా! ఆరుగురు కథకులు- ఒక నాయిక ఆ దిశగానే సాగుతూ సగటు వ్యక్తిత్వాలను పట్టిస్తుంది. సాఫీగా సాగే జీవితాలు చిన్న పొరపాటు కారణంగా అలజడిపాలైతే ఏమవుతుందో చెప్పే 'వెర్రినాగన్న' కథ ఓ విచిత్రానుభూతి. రిక్షావోడి సునిశిత హాస్యానికి ప్రతీక 'పూడిన చక్రం-వాడని పుష్పం', చిన్ననాటి నెచ్చెలి మనసులో ప్రోగు చేసుకున్న భావాల వర్ణన 'నన్ను గురించి వ్రాయవూ?', పాఠకులను ఛాయలా వెంటాడే 'అడవి కాచిన వెన్నెల', లోకం పోకడలను కళ్లముందు నిలిపిన 'మరమేకులు, చీరమడతలు, కొత్తొంతిన- పాతనీరు' మగువ మనసులో సుడిరేగే ఆలోచనల సమాహారం 'కలలో కారిన కన్నీరు', స్త్రీ అంతరంగానికి ప్రతీక 'తడిమంటకు పొడినీళ్లు'... ప్రతి కథా ఆణిముత్యమే. మహిళలను తరచి చూడటంలో బుచ్చిబాబు నిష్ణాతుడని చెప్పడానికి ఈ కథల్లో ఎన్నో తార్కాణాలు. అయినా బుచ్చిబాబు గొప్పదనం గురించి ఇప్పుడు ప్రత్యేకంగా చెప్పుకునేదేముంది? ఆనాటి ఆయన సాహిత్యం ఈనాటికీ మన తెలుగు లోగిళ్లలో అలాగే నిలిచి వుందంటే ఆ కథల్లోని విశిష్టత తెలిసిపోతుంది! విశేషమేమంటే... ఆనాటి సమాజం, ఆనాటి వ్యక్తులు, ఆనాటి జీవనచిత్రం... ఈ కథల్లోని పరిణామాలు నేటికీ ఇప్పుడు మన ఎదుట జరుగుతున్నట్లే అనిపించడం! ఈ కథలన్నీ చదివాక పాఠకులు 'అయినా మనిషి మారలేదు...' అని పాడుకోవడం మాత్రం ఖాయం! బహుశా ఇదివరకు ఈ కథలన్నీ విడివిడిగా వచ్చుంటాయి. నేడవన్నీ గుదిగుచ్చి ఒక సంకలనంగా మనకు అందుబాటులోకి వచ్చాయి. అందుకు విశాలాంధ్ర వారు అభినందనీయులే!

- కె.అరుణ

నిమ్న 'వర్ణాల' ఇంద్రధనుస్సులు

అడివి బాపిరాజు రచనలు-7, నరుడు . జాబిల్లి, పేజీలు: 177, ధర: 100/-, ప్రతులకు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజ్ఞాన్ భవన్, ఆబిడ్స్, హైదరాబాద్-500 001

తెలుగు సాహిత్యంలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరుపొందిన అడివి బాపిరాజుగారి కలం నుంచి జాలువారిన రెండు మరపురాని నవలలు 'నరుడు' (1946), 'జాజిమల్లి' (1951). ఈ రెండు నవలలు కలిపి ఒక పుస్తకంగా విడుదల చేసింది విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. సమాజంలో అణగారిన కులాల వారిని చిన్న చూపు చూడవద్దని, వారిలోనూ అత్యంత ప్రతిభావంతులు ఉన్నారని, వారూ గౌరవనీయమైన స్థానాలకు చేరుకుంటారనేది ఈ నవలలు ఇస్తున్న సందేశం. మొదటి నవల నరుడులో హీరో ఎల్లమంద, హీరోయిన్ జెన్నిఫర్ ఇద్దరూ నిమ్న జాతులవారే. సమాజంలోని ఉన్నత కులాల వారు నీచాతి నీచంగా చూసే కులం, జాతుల్లో పుట్టినవారు. నరుడు నవల ప్రధానంగా ప్రేమ కథ అయినప్పటికీ ఇందులో మనలో కొత్త ఆలోచనలు ప్రేరేపించే, సామాజిక చైతన్యం కలిగించే అనేక అంశాలు ఉన్నాయి. అణగారిన కులంలో పుట్టిన హీరో ఎల్లమంద, అలాంటి సామాజిక వర్గంలోనే జన్మించిన జెన్నిఫర్ ప్రేమించుకుంటారు. ఎల్లమంద ఎన్నో అవమానాలను దిగమింగుకొని, కష్టపడి చదువుకొని, చివరకు ఉన్నత విద్య అభ్యసించి విదేశాలకు వెళ్లి సంస్కారవంతుడైన యువకుడవుతాడు. జెన్నిఫర్ యురేషియన్ జాతికి చెందిన ఉత్తమ యువతి. యురేషియన్ జాతి గురించి రచయిత వివరంగా తెలియచేశారు. బ్రిటిషువారు భారత దేశాన్ని పరిపాలిస్తున్న రోజుల్లో యురేషియన్లు ఇక్కడకు వచ్చారు. 'ఇంగ్లండులో ఎందుకూ పనికిరాక, తమ కుటుంబాలకు వేరుపురుగులుగా పరిగణింపబడి, చుట్టాల అభిమానం, వారి పలుకుబడి వల్ల హిందూ దేశానికి వెళ్లే యుద్ధ సైనికులకు నాయకులుగా వచ్చినవారు యురేషియను'. వీరిలో అనేకమంది ఇండియాలో స్థిరపడిపోయారు. కాని వీరు తాము భారతీయులం కాదు అనుకుంటారు. అలాగని బ్రిటిషర్లు వీరిని తమతో సమంగా చూడరు. 'యురేషియన్ జాతి చివరకు గబ్బిలంలా తేలింది' అంటుంది జెన్నీ. ఎల్లమంద, జెన్నీ ప్రేమించుకోవడం, మధ్యలో కొన్ని అవాంతరాలు రావడం, చివరకు కలుసుకోవడం నరుడు నవలలోని సారాంశం. ఈ నవలలోని సామాజిక నేపథ్యం 1930ల నాటిది. మొదటి నుంచి చివరి వరకు విడవకుండా చదివించే ఈ నవలలోని ఎల్లమంద, జెన్నిఫర్ పాత్రలను బాపిరాజు ఆసక్తికరంగా, అద్భుతంగా తీర్చిదిద్దారు. ఈ పుస్తకంలోని రెండో నవల 'జాజిమల్లి'. ఇందులోని హీరో హీరోయిన్లు ఇద్దరూ సామాజికంగా అణగారిన వర్గమైన బెస్త కులానికి చెందినవారు. వీరిని అగ్నికుల క్షత్రియులు అంటారని రచయిత చెప్పారు. చేపలు పట్టుకొని, వాటిని అమ్ముకుంటూ జీవించే బుచ్చి వెంకులు, పద్మావతి జీవిత కథే జాజిమల్లి. నిరక్షరాస్యులుగా సముద్రం, చేపలే లోకంగా జీవిస్తున్న వీరిద్దరూ పెళ్లి చేసుకున్న తరువాత మద్రాసుకు వెళ్లడం, అక్కడ చదువుకొని నాగరికులుగా, ధనవంతులుగా, సంస్కారవంతులుగా ఎదగడం..ఈ నేపథ్యంలో కథ అనేక మలుపులు తిరుగుతుంది. కథ అంతా మద్రాసులోనే జరుగుతుంది. ఈ కథలో మరో రెండు పాత్రలు రాధాకృష్ణ, అతని భార్య సుశీల. ఈ నాలుగు పాత్రల మధ్య సంబంధాలు, అపార్థాలు, అపోహలు...మొదలైనవాటితో కథ మలుపులు తిరుగుతుంది. పల్లె నుంచి మద్రాసు వచ్చిన తరువాత బుచ్చి వెంకులు బుచ్చి వెంకట్రావు అవుతాడు. చేపల వ్యాపారంలో బాగా డబ్బు సంపాదిస్తాడు. పద్మావతి కూడా చదువుకుంటుంది. లోకజ్ఞానం అలవరుచుకుంటుంది. ఆమె చక్కని గాయని కూడా. కాని ఆమెలో ఏదో తెలియని అసంతృప్తి కారణంగా భర్తకు దూరంగా ఉంటుంది. ఒక దశలో బుచ్చి వెంకట్రావు-సుశీల, రాధాకృష్ణ-పద్మావతి ఒకరి పట్ల ఒకరు ఆకర్షితులవుతారు. ఈ కారణంగా ఏర్పడిన అపార్థాలు, అపోహలు తొలగిపోయి చివరకు వెంకట్రావు, పద్మావతి ఒక్కటవుతారు. ఈ నవలలోని నరసింహమూర్తి మేష్టారు పాత్ర కూడా కీలకమైనదే. ఈ రెండు నవలల్లోనూ కథ పల్లె జీవితాల నుంచి పట్నం వైపు సాగుతుంది.

- ఎం.నాగేందర్

వికాసం

చిన్నారులు.... కొరికే అలవాటు...



"అమ్మో! వాళ్లింటికెళ్లాలంటేనే భయం బాబూ! ఆ బాబిగాడు పిల్లలను బతకనియ్యడు. చూస్తుండగానే కొరికి ఏడిపిస్తాడు. పేరంటం లేకపోతే మానె. నేను మాత్రం రాను"

"మరీ అంత భయమెందుకు నళినీ? మేం వెళుతున్నాంగా. నువ్వూ రా"

"మీ పిల్లలంటే పెద్దాళ్లయ్యారుగాబట్టి. మీకా సమస్య లేదు వదినగారూ! నేను మాత్రం ఆ ఇంటి పేరంటానికి రానంటే రాను. ఇప్పటికే మా చంటిదాని ఒంటిమీద రెండుగాట్లు పెట్టాడు. వెధవకాన...వాడు కొరికిన ప్రతిసారీ పసిది ఎంతగా అల్లాడిపోయిందనుకున్నారు? మీరు మర్చిపోయినా నాకు ఇప్పటికీ గుర్తుంది వదినా..."

"పక్కింట్లో పేరంటం పెట్టుకొని వెళ్లకపోతే ఏం బావుంటుంది చెప్పు. నలుగురూ నాలుగు రకాలుగా అనుకుంటారు. అంతగైతే మీ పాపాయిని వాడు కొరకకుండా కాపాడే పూచీ నాది. ఇప్పటికైనా కదులుతావా?"

"మీరింతగా మొహమాట పెడుతున్నారు కాబట్టి వస్తున్నాగానీ...నాకు వాడిమీద నమ్మకం లేదు వదినా..."

"చెట్టంత మనుషులం మన కళ్లుగప్పి వేలెడంత పిల్లవాడు పాపాయిని కొరకడం సాధ్యం కాదుకానీ...తెములు"

ఇలా కొరికే అలవాటున్న పిల్లలు చుట్టుపక్కల ఇళ్లల్లో వుండొచ్చు. మన ఇంట్లో కూడా వుండొచ్చు. తమ పిల్లలను ఆ అలవాటున్న చిన్నారులనుంచి కాపాడుకోవడమే పెద్ద పనిగా వుండే తల్లులూ వున్నారు. ఆఖరుకు పేరంటానికి కూడా రావడానికి నళిని జంకిందంటేనే విషయం అర్థమైపోతుంది. తీరా పేరంటానికి వెళ్లాక పాపం నళిని భయపడినదంతా అవుతుంది. చాలా సేపటి వరకు తన పాపని వళ్లోనే పెట్టుకొని కూర్చుంటుంది. బాబిగాడు దగ్గరకు వచ్చినప్పుడల్లా పాపను ఎత్తుకొని లేచి నిలబడేది. అయితే తల్లి దగ్గరే కూర్చుని కూర్చుని విసుగొచ్చిన పాప కిందకు దిగుతానని మారాం చేసింది. దాంతో కిందకి వదలక తప్పలా! అప్పుడు కూడా పేరంటాళ్లతో మాట్లాడుతూనే వెయ్యికళ్లతో పాపను కనిపెడుతూనే వుంది నళిని. చివరలో తాంబూలం తీసుకొనేటప్పుడు ఎప్పుడు వచ్చాడో ఏమోగానీ బాబిగాడు పాపను కొరకడం...పాప ఒక్కసారిగా ఆరున్నొక్క రాగం అందుకోవడం ఒకేసారి జరిగిపోయింది. అంతే! నళిని ఒక్క ఉదుటున పాపను ఎత్తుకొని సముదాయించడంలో పడిపోయింది. ముక్కు, బుగ్గలు, కళ్లు ఎర్రగా కమిలిపోయేంతగా గుక్కపట్టి ఏడుస్తున్న పాపను చూచి తట్టుకోలేకపోయింది. ఓ వైపు పసిదాని ఏడుపు చూసి బాధ, మరోవైపు దీనికంతటికీ కారణమైన బాబిగాడి మీద కోపం...తన్నుకొచ్చాయి.

"ఈ బాబిగాడి నోటి దురద చూసే నేను పేరంటానికి రానన్నాను. ఇప్పుడు చూశారుగా. వాడు అనుకున్నంత పనీ చేశాడు. పిల్లను కొరకడం ఇది మూడో సారి. మనిషి కాటుకు మందులేదంటారు పెద్దలు. ఇప్పుడే ఏం చేయాల్రా తండ్రీ!" శ్లోకాలతో కూడిన శోకాలు మొదలెట్టింది.

"ముందు డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లమ్మా...ఎందుకైనా మంచిది" ఉచిత సలహా పడేశారెవరో.

"ఏ డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లనూ. ఈ టైమ్‌లో డాక్టర్లుంటారో లేదో! అయినా ... నువ్వు ఆ పంటితీత బాబిగాడి దగ్గరకెందుకెళ్లావే..." అంటూ పాపను రెండు కొట్టింది.

"ఇది మరీ చోద్యంకాకపోతే ....వాడిమీద కోపం పాప మీద చూయిస్తావేంటే పిచ్చి తల్లీ...ముందు దానికి ఏదైనా తరుణోపాయం చూడూ..." దీర్ఘం తీసిందో పెద్దముత్తైదువ.

అందరిముందు దోషిగా నిలబడాల్సి వచ్చేసరికి బాబి తల్లికి కోపం వచ్చి..."అయినా ఆ పిల్ల జోలికెందుకెళ్లావురా భడవా! ఇంక ఇక్కడెవరూ లేరా. నువ్వు ఆడుకోడానికి..." అంటూ వాడికి రెండు తగిలించి తీసుకెళ్లిపోయింది అక్కడినుంచి.

***

పిల్లలు కొరికినప్పుడు ఇంత హడావిడి జరగడం చూస్తూనే వుంటాం. పెద్దలు భయపడిపోవడం, కోప్పడడం, కొట్టడం చేసేస్తుంటారు. అయితే ఒక విషయం గమనించాలి. మూడు నాలుగేళ్ళలోపు పిల్లలు అప్పుడప్పుడు తోటి పిల్లలను కొరుకుతుంటారు. ఒక రకంగా చెప్పాలంటే తమ భావాలను ఇలా కూడా చెప్తుంటారు. అంటే వారి భాష ఇదేనన్నమాట. మామూలుగా మాటలొచ్చిన పిల్లలైతే తనకు కావాల్సింది అడిగి తీసుకొంటారు. మరి మాటలు రాని పిల్లలతోనే ఈ తంటా అంతా. వీరికి ఎదుటివారి చేతిలోని బొమ్మో, తినే పదర్థామో కావాలనిపిస్తుంది. తీసుకోవాలని చూస్తారు. కానీ అవతలివారు ఇవ్వలేదనుకోండి. కొరికేస్తారు. ఇదే కాదు. కోపాన్ని, ఇష్టాన్ని కూడా కొరకడం ద్వారానే తెలియచేస్తుంటారు. ఇందాక బాబిగాడు పాప చేతిలో వున్న అరటిపండు అడిగాడు. తను ఇవ్వలేదు. అంతే పాప పండు పట్టుకొన్న చేతిని కొరికేశాడు. సాధారణంగా ఆ వయసు పిల్లలకు అయ్యే గాయాల్లో ఎక్కువగా కొరికినవే వుంటాయి. పడడం వల్ల అయ్యే గాయాలది తర్వాతి స్థానమే. అంతేకాదు. పిల్లలు తరచుగా తమ తల్లులను కూడా కొరుకుతుంటారు. అలా వారు తల్లి పట్ల తమకు వున్న ఆపేక్షను కొరికి తెలియచేస్తుంటారు. అయితే దానికే కంగారుపడాల్సిన పనిలేదు. ఎందుకంటే పసిపిల్లల పళ్ల గాటు వల్ల అంటువ్యాధులు సంక్రమించడం చాలా అరుదు. పైగా గాయం కూడా పెద్ద లోతుగా అవ్వదు. చర్మంపైన పళ్ల గుర్తులు మాత్రం పడతాయి. అయితే అవి తొందరగానే తగ్గిపోతాయి. అయితే ప్రమాదం లేదుకదా అని ఊరుకోకూడదు. ఈ అలవాటును తప్పనిసరిగా మాన్పించాలి. తమ పాపో, బాబో చీటికీమాటికీ ఇతర పిల్లలను కొరుకుతున్నారని తెల్సినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వారికి అర్థమయ్యే భాషలోనే కొరకడం తప్పని చెప్పాలి. అరటిపండో, యాపిల్‌పండో, క్యారెట్టో, బిస్కట్లో , చాక్లెట్లో కొరుక్కొని తినాలిగానీ తోటి పిల్లలను కొరకూడదని చెప్పాలి. ఇది భయపడాల్సిన దురలవాటు కాకపోయినా మొదట్లోనే మాన్పించాలి. నయానా, భయానా కొరికే అలవాటు మాత్రం మానేలా చూడాలి.

- చరిత.కె

ఆ...ఒక్కటి ఏదబ్బా...



నేస్తాలూ... ఇక్కడ రెండు సంచులున్నాయా! వాటి నిండా బొమ్మలున్నాయి. రెంటిల్లోనూ ఒకే బొమ్మలున్నాయి. అయితే ఒక సంచిలో ఒక బొమ్మ మాత్రం మిస్సయింది. ఇంతకీ అది ఏదంటారు?

సాలీడు భోజనం

హాయ్ చిన్నారులూ... ఇక్కడ గోడ గడియారంలో సాలీడు ఆహారం ఇరుక్కుపోయింది. దానికోసం సాలీడుగారు వెళ్లాలి. ఇంతకీ ఏదారిలో వెళితే ఆ ఆహారం అందుతుందంటారు! కనిపెట్టి చెప్పండే.



అగ్గిపెట్టె బోటు షికారు

ప్రఖ్యాత శాస్త్రవేత ఐజాక్ న్యూటన్ గమన సూత్రాల ఆధారంగా పేర్కొన్న ఒక ప్రయోగం చేద్దాం. ఏ వస్తువైనా అది ఉన్న చోటు నుంచి కదల్చాలంటే శక్తి కావాలి కదా. సైకిల్ తొక్కినా, కారును తోసినా, మన స్నేహితుడిని కొట్టినా మనం ఎంతో కొంత శక్తిని వెచ్చించాలి. శక్తిని నిల్వ కూడా చేయవచ్చు. అలా తాత్కాలికంగా నిల్వ చేసిన శక్తితో ఒక అగ్గిపెట్టె బోటు నీటిలో ఎలా నడుస్తుందో చూద్దాం.

కావలసిన వస్తువులు

ఖాళీ అగ్గిపెట్టె, రెండు చిన్న చిన్న పుల్లలు, ఒక రబ్బరుబ్యాండ్, చిన్న అట్టముక్క, కత్తెర

తయారు చేసే విధానం

♦ఒక ఖాళీ అగ్గిపెట్టె తీసుకొని దాని వెలుపలి భాగంలో చిన్న ముక్క కత్తిరించండి.

♦బొమ్మలో చూపినట్లు అగ్గిపెట్టెకు రెండు వైపులా చీపురు పుల్లలను గుచ్చండి.

♦రెండు చీపురుపుల్లలకు కలుపుతూ రబ్బరు బ్యాండును తొడగండి.

♦చిన్న అట్టముక్కను (ప్లాస్టిక్) తీసుకొని దాన్ని దీర్ఘ చతురస్రాకారంలో కత్తిరించి రబ్బర్‌బ్యాండ్‌లో దూర్చండి.

♦ప్లాస్టిక్ కార్డును బొమ్మలో చూపినట్లు ఏడెమినిదిస్లారు మెలి పెట్టండి. ఇలా తయారైన అగ్గిపెట్టెను నీళ్ల తొట్టెలో వేయండి. అంతే రబ్బర్ బ్యాండ్ మెలికలు విడిపోతూ ఉంటే ప్లాస్టిక్ కార్డు నీటిని వేగంగా తోస్తుంటుంది. దీంతో అగ్గిపెట్టె బోటు కదులుతూ అలా ముందుకెళ్లిపోతుంటుంది. గమ్మత్తుగా ఉంది కాదూ! మరి ఆలస్యమెందుకు? అగ్గిపెట్టె బోటు చేసేయండి. షికారుకెళ్లండి.



కత్తిరించండి... అతికించండి



ఓయ్
పిల్లలూ... మీకు కత్తిరించి అతికించడమంటే ఇష్టమేగా. ఇదిగో ఇక్కడో పిల్లాడి ఫొటో వుంది. అయితే అంతా గజిబిజిగా వుంది. మీరేం చేయాలంటే ముందు ఈ ముక్కలను కత్తిరించండి. తర్వాత వాటిని ఏ వరుసలో అతికిస్తే పిల్లాడి ఫొటో తయారౌతుందో చూసి... అతికించేయండి. అంతే!

డి. తేజశ్రీ,
5వ తరగతి,
అభ్యుదయ హైస్కూల్,
హైదరాబాద్.



నేర్చుకుందామా

మాటల కోట - 21

రూపకల్పన : వెంకట సుబ్బారావు కావూరి

1		2	■	3	■	4		5
	■	6	7	■	8		■	
9	10	■	11	12		■	13	
■	14	15	■	16	■	17		■
18	■	19		■	20		■	21
■	22		■	23	■	24	25	■
26		■	27		28	■	29	30
	■	31		■	32	33	■	
34			■	35	■	36		

అడ్డం :

1. సురాపానం చేయువారు (3)
3. రజనీ మరమనిషిలో మొదటి సగం (1)
4. ముక్కు ఒకటే కారుతోంది
(3)
6. గుడిసె (2)
8. వెన్నెలిచ్చెడివాడు. రెండవసగం మాత్రమే. అందరికీ ఒకటే వరస, అమ్మ సోదరుడు (2)
9. దూషణ (2)
11. ముక్కలు చేయు, తక్కువ (2)
13. ఆలస్యం చేయు (2)
14. వినికిడి అంగం (2)
17. చివర (2)
18. మనందరి మాతృకలో తొలి సగం ఇక్కడ రాయండి (1)
19. కుక్క లాంటిదే. నతో రెండో సగం చేరింది (2)
20. వీధి (2)
21 అడ్డం 18 రెండో సగం రాస్తే సరి (1)
22. కదలిక, మార్పు (2)
24. అటు నుంచి ఇటు వీచే వాయువు (2)
26. గబ్బును వదలగొట్టేది, ఆంగ్లం సోపుకు తెలుగు పరిణామక్రమం (2)
27. నాన్న సాగాడు (3)
29. ఎద్దు (2)
31. దారి (2)
32. బలవంతంగా నెట్టి, కూర్చి (2)
34. చిల్లులే (3)
35. అడ్డం మూడులో రెండో అక్షరం (1)
36. అసలు కాదు. కకావికలమయింది (3)

నిలువు :

1. మంచి పని (3)
2. కింద నుంచి పైకి పాకిన క్షీరం, భాగం అని కూడా (2)
4. కలపటం (2)
5. నీలం రంగు వాడుకలో, తెల్ల దుస్తుల్ని ఉతికిన తర్వాత పెట్టేది (3)
7. కథ వాడుక రూపం (2)
8. పండిన (2)
10. పైకి పాకిన పెద్దదయిన మొక్క (2)
12. పైకి ప్రవహించిన చింతపండు రసంతో తయారు చేసే వంటకం (2)
13. గుర్తు, దారి (2)
15. విజ్ఞాపన (3)
17. సముద్రం (3)
22. కంపు (2)
23. చెట్టుకు కాచేది. పువ్వు తర్వాతి దశ (2)
25. పాడటమే (2)
26. యుద్ధం (3)
27. ఓడ (2)
28. కింద నుంచి పిల్ల (2)
30. చింత (3)
31. చర్మం (2)
33. ఏనుగు పైకి పోయిందే (2)

మాటలకోట - 20 జవాబు

1 ధ	ర్మా	2 రా	వు	■	3 ప్ర	4 తి	కూ	5 లం
న	■	ణి	■	6 చి	■	క్క	■	కూ
7 య	మ	■	8 అ	రు	9 వు	■	10 పూ	ను
జ్ఞం	■	11 ము	క్క	■	12 తా	13 త	■	అ
■	14 లి	ను	■	■	■	15 గ	తి	■
16 అ	■	పు	17 దా	■	18 చా	వు	■	19 అం
20 ను	య్యి	■	21 స	22 ర	కు	■	23 సు	ధ
రా	■	24 ని	■	చూ	■	25 శ్ర	■	కా
26 గం	డు	చీ	మ	■	27 మ	మ	కా	రం

ప్రపంచ పొట్టి వ్యక్తి

'పొట్టివారు వుంటారని తెల్సుగానీ మరీ ఇంతా!' అని ఆశ్చర్యపోకండి. ఈ పొట్టి మనిషి పేరు ఎడ్వార్డ్ నినో హెర్నాండెజ్. చూశారుగా...అతగాడి సైజు! జస్ట్ 70 సెంటీమీటర్ల పొడవు వుంటాడంతే. బరువు కూడా ఎంతో కాదు. పది కేజీలే. ఇక వయసంటారా! 24 సంవత్సరాలే. రెండు సంవత్సరాల పిల్లవాడిగా వున్నప్పటినుంచీ పెరగడం మానేశాడు. ఏం చేస్తాం! ఈ లోపంతో పుట్టాడు. ఇంక పనీ పాటా ఏం చేస్తాడు? అనుకొంటున్నారా! అలా అయితే పప్పులో కాలేసినట్టే. ఎడ్వార్డ్ ఎంచక్కా ఉద్యోగం చేస్తున్నాడండోయ్. అదీ పార్ట్ టైమ్ ఉద్యోగం. ఎక్కడంటారా! డిపార్ట్‌మెంట్ స్టోర్‌లో. అన్నట్టు ఈ మధ్యే ప్రపంచ పొట్టి వ్యక్తిగా గిన్నిస్ బుక్‌లోకి ఎక్కేశాడు. చైనా చిన్నోడు పింగ్‌పాంగ్ తెల్సుగా. అతను చనిపోవడంతో ప్రపంచ పొట్టి వ్యక్తి స్థానాన్ని ఇతగాడు భర్తీ చేశాడు. పుట్టిన తర్వాత 40 సెంటీమీటర్ల పొడవు మాత్రమే పెరిగాడంట. అయితే ఈ ప్రపంచ పొట్టి వ్యక్తి రికార్డు ముచ్చట అక్టోబర్ 16వ తేదీ వరకే. తర్వాత ఆ స్థానం నేపాల్ బుడతడు ఖగేంద్ర థాప మగర్‌కు దక్కుతుంది. ఎందుకంటే అప్పుడు అతను 18వ సంవత్సరంలోకి అడుగెడతాడు. దాంతో 56 సెంటీమీటర్ల పొడవున్న ఖగేంద్రను ఆ టైటిల్ వరిస్తుంది. అదన్నమాట సంగతి.

డబుల్ బోనస్ పథకం
ప్రతి సభ్యుడు నెలకు రూ. 100/-
చొప్పున 12 నెలలు చెల్లించవలెను.
ప్రతి సభ్యుడు రెండు నెలలు
చెల్లించవలసిన ఆకర్షణీయమైన
గిఫ్ట్ లేదా రూ. 150/- విలువ
గల వస్త్రాలు పొందగలరు.
12 నెలలు పూర్తిగా రూ. 1200/-
చెల్లించవలసిన రూ. 1400/- విలువైన
వస్త్రాలు (12 నెలలకు రూ. 1200/-
రూ. 200/- బోనస్) మీ సొంతం.
ఓఆప్టెక్స్
జగదాంబ సెంటర్, విశాఖపట్నం.
సంపన్నులకే కాదు సామాన్యులకు కూడా అద్భుతమైన
వస్త్రాలు అతి తక్కువ ధరలకు అందించడమే మా ధ్యేయం.